AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 218 చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 18-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



ప్రజలు ఆందోళన చెందవద్దు




సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్స్

## వైఎస్ వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం



- కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.
- సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది.
- రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. మిగతా 2లో

రజకుల కోసం ఆధునిక సదుపాయాలు

ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఊరట కలిగించే ప్రకటన చేశారు

వడ్డీలేని విద్య రుణాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ రుణాలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పావలా వడ్డీ పథకంతో అనుసంధానిస్తామని చెప్పారు.

అన్ని వర్గాల విద్యార్థులకు ఇది అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు

స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు.

రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు

ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు.

# స్వచ్ఛాంధ్రను ఉద్యమంగా చేపట్టాలి

**ఉన్నత విద్య కోసం వడ్డీలేని రుణాలు**

**త్వరలోనే ఆడబిడ్డ నిధి పథకం అమలు**

**ఆర్టీసీ ఆధునికీకరణ.. అన్ని ఏసీ బస్సులే లక్ష్యం**

అమరావతి: రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో మిగతా 2లో




## వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం




- విజయవాడలో నిర్వహించ తలపెట్టిన 'విజయవాడ ఉత్సవ్' కార్యక్రమం టీడీపీ, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది.
- విజయవాడ ఉత్సవ్‌పై రగడ
- ఆలయ భూములపై టీడీపీ, వైసీపీ మాటల యుద్ధం
- పేర్ని నాని ఆరోపణలపై బుద్దా వెంకన్న ఫైర్

## ఖతార్‌పై దాడి గురించి నాకు ముందు చెప్పలేదు

ఈ దాడుల గురించి అమెరికాతో ముందుగానే పంచుకున్నామని నాడు టెల్అవీవ్ పేర్కొనగా..యూఎస్ కూడా దాన్ని అంగీకరించింది



హమాస్ నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇటీవల ఇజ్రాయెల్ దాడులతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈ దాడుల గురించి అమెరికాతో ముందుగానే పంచుకున్నామని మిగతా 2లో

## వేధించేందుకే అమెరికా టారిఫ్‌ల బూచి

తమతోపాటు పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో , జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై చైనా తీవ్రంగా స్పందించింది.



తమతోపాటు పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో , జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై మిగతా 2లో

## గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం.. ఐక్యరాజ్యసమితి నివేదిక

గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.



గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. ఇజ్రాయెల్‌లోని అగ్రనాయకులు కూడా ఈ దాడులను ప్రోత్సహించారని పేర్కొంది. మిగతా 2లో

ఏపీ

## గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్స్ చెల్లించలేదు



- రూ. 9 వేల కోట్ల బకాయిలు ఉన్నాయన్న ఈటల రాజేందర్
- ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు చెల్లించాలన్న ఈటల
- తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్స్ బకాయిలు చెల్లించలేదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.

తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్స్ బకాయిలు చెల్లించలేదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే మిగతా 2లో

రాష్ట్రమంతటా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు , వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్ప గించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎస్ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే నిర్వహణ అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు.

రాత్రి పూట ఎల్ ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎస్ఈడీ డ్యాష్ బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు.

ఎల్ డీ తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించుకోవాలని సీఎం సూచించారు.

హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు.

రాష్ట్రంలో అన్ని ఎస్ఈడీ లైట్లను హైద రాబాద్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేయండి

**ఎంపీడీవో పర్యవేక్షణలో గ్రామాల ఎస్ఈడీ డ్యాష్ బోర్డు**

**ఎస్ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్ ల ఏర్పాటు**

**సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి ప్రకటన చేశారు?**




హైదరాబాద్: రాష్ట్రమంతటా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు , వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్ప గించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎస్ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే నిర్వహణ మిగతా 2లో

## కాంగ్రెస్ ఎంపీల ఓట్లు బీజేపీకి అమ్ముకున్న రేవంత్




- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఓట్లు బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి అమ్ముకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారు.
- కాంగ్రెస్ సీనియర్ జైరాం రమేష్ సుదర్శన్ రెడ్డికి 315 ఓట్లు పడ్డాయని ట్వీట్ చేశారు.

హైదరాబాద్ : ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఓట్లు బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి అమ్ముకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మిగతా 2లో

## తితిదే ఆధ్వర్యంలో ఏపీ వ్యాప్తంగా

# 1000 ఆలయాల నిర్మాణం

**టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు**

రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని తితిదే ధర్మకర్తల మండలిలో నిర్ణయించారు.

ఒక్కో అసెంబ్లీ స్థానంలో 6 ఆలయాల వరకు నిర్మిస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు

ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు.



తిరుమల: రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని తితిదే ధర్మకర్తల మండలిలో నిర్ణయించారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 6 ఆలయాల వరకు నిర్మిస్తామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మిగతా 2లో

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్.. తమ్సా మహోగ్రరూపంతో రెడ్ అలర్ట్



ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది.

అర్ధరాత్రి దాటాక నుంచి కురుస్తున్న కుంభవృష్టితో తమ్సా నది మహోగ్రరూపంతో ప్రవహిస్తోంది.

దీంతో రెడ్ అలర్ట్ జారీ చేశారు.

ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. అర్ధరాత్రి దాటాక నుంచి కురుస్తున్న కుంభవృష్టితో తమ్సా నది మహోగ్రరూపంతో మిగతా 2లో

# శ్రీమహావిష్ణువు విగ్రహానికి ఘోర అపచారం

**శ్రీ మహావిష్ణు విగ్రహమే.. బెదిరిస్తే భయపడేటోన్ని కాదు: భూమన**

అలిపిరి వద్ద నిర్లక్ష్యంగా పడేశారని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణ

మద్యం బాటిళ్ల సమీపంలో విగ్రహం ఉందని ఆవేదన

టీటీడీ ఛైర్మన్, పాలకమండలి రాజీనామా చేయాలని డిమాండ్



తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతకు భంగం వాటిల్లేలా ఘోర అపచారం జరిగిందని మిగతా 2లో

## ఖతార్‌పై దాడి గురించి నాకు ముందు చెప్పలేదు

నాడు టెల్‌అవీవ్ పేర్కొనగా..యూఎస్ కూడా దాన్ని అంగీకరించింది. ఈ విషయంలో తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట మార్చేశారు.ఖతార్‌పై దాడుల గురించి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తనకు ముందుగా చెప్పలేదన్నారు. సోమవారం (స్థానిక కాలమానం ప్రకారం) ఓవల్ కార్యాలయంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈసందర్భంగా నెతన్యాహు దాడుల గురించి ముందుగానే చెప్పారా అని ఒకరు ప్రశ్నించారు. దీనికి ట్రంప్ బదులిస్తూ.. 'లేదు, లేదు. వారు నాకు ఏమీ చెప్పలేదు' అని పేర్కొన్నారు. ఖతార్‌పై ఇజ్రాయెల్ మరోసారి దాడికి పాల్పడదని ఈసందర్భంగా ట్రంప్ పేర్కొన్నారు. దాడులకు సంబంధించి టెల్‌అవీవ్ తమకు ముందస్తు సమాచారం ఇచ్చిందని, దాన్ని ఖతార్‌కు కూడా తెలిపామని నాడు ట్రంప్, వైట్‌హౌస్ అధికారులు పేర్కొనడం గమనార్హం.అయితే, రాయిటర్స్ ప్రకారం.. ఇజ్రాయెల్ దాడులకు కొంతసేపటిముందు మాత్రమే ట్రంప్‌నకు తెలిపినట్లు ఆక్సియోస్ తన నివేదికలో వెల్లడించిందని తెలుస్తోంది. టెల్‌అవీవ్ క్షిపణులు గాల్లో ఉండగా దాని గురించి తమకు సమాచారం వచ్చిందని, ప్రతిస్పందించడానికి కూడా సమయం లేదని యూఎస్ అధికారులు పేర్కొన్నారు.

## వేధించేందుకే అమెరికా టారిఫ్‌ల బూచి

చైనా తీవ్రంగా స్పందించింది.కేవలం ఏకపక్షంగా వేధించేందుకు ఆర్థిక బలప్రదర్శనకు ఇటువంటి చర్యలు చేపడుతోందని ఆరోపించింది. వాషింగ్టన్ చెప్పినట్లు చేస్తే మాత్రం తాము ప్రతిచర్యలు చేపడతామని తీవ్రంగా హెచ్చరించింది. ఓ పక్క స్పెయిన్ మాడ్రిడ్‌లో సోమవారం నుంచి ఇరు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు మొదలైన వేళ చైనా నుంచి ఈ ప్రతి స్పందన రావడం గమనార్హం.రోజు వారీ సాధారణ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా చైనా విదేశాంగశాఖ ప్రతినిధి లిన్ జిన్ మాట్లాడుతూ ప్రపంచంలోని ఇతర దేశాల వలే రష్యా తో కూడా తమకు సాధారణ సంబంధాలున్నాయన్నారు. ఇది అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా అనుగుణంగానే ఉన్నట్లు పేర్కొన్నారు." అమెరికా చర్యలు ఏకపక్ష వేధింపులు.. ఆర్థిక బలప్రదర్శనకు నిదర్శనం. ఇవి తీవ్ర స్థాయిలో అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను దెబ్బతీస్తాయి. అంతేకాదు.. ప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక పంపిణీ వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుంది.

## గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం.. ఐక్యరాజ్యసమితి నివేదిక

మొత్తం 72 పేజీల నివేదిక మంగళవారం విడుదలైంది. ఇజ్రాయెల్ 2023 అక్టోబర్ నుంచి 4 జాతి విధ్వంసకర దాడులకు పాల్పడిందని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలి ఏర్పాటు చేసిన కమిషన్ నివేదిక వివరించింది.అక్టోబర్ 7 దాడులకు ముందు నుంచే ఇజ్రాయెల్ పాలస్తీనాలోకి సరకు రవాణాను అడ్డుకుందని నివేదిక తెలిపింది. హమాస్ దాడి తర్వాత రవాణా పూర్తిగా ఆగిపోవడంతో గాజావాసుల జీవనం దుర్భరంగా మారిందని వివరించింది. 'జీవనాధార అవసరాలను నిలిపివేయడాన్ని ఇజ్రాయెల్ ఆయుధంగా మలచుకుంది. ముఖ్యంగా నీరు, ఆహారం, విద్యుత్, ఇంధనం, మానవతా సాయం సహా ఇతర ముఖ్యమైన సామగ్రిని నిలిపివేసింది' అని ఐక్యరాజ్యసమితి కమిషన్ పేర్కొంది.ఇజ్రాయెల్ దాడుల కారణంగా పాలస్తీనా వాసులకు తీవ్రమైన శారీరక, మానసిక హాని జరిగిందని ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొంది. కొన్ని చర్యల ఫలితంగా ఆ ప్రాంతంలో జననాలు కూడా తగ్గిపోయాయని తెలిపింది. పౌరులు, జర్నలిస్టులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, మానవతా కార్యకర్తలపై దాడులకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు ఇచ్చింది. ఇళ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు, మత ప్రదేశాలు అనే తేడా లేకుండా దాడులు జరిగాయని తెలిపింది.

## గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్స్ చెల్లించలేదు

ఫీజు రీయింబర్స్‌మెంట్స్ చెల్లిస్తోందని ఆయన అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో రూ. 9 వేల కోట్ల ఫీజు రీయింబర్సుమెంట్స్ బకాయిలు ఉన్నట్లు తెలిపారు.విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆయన ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వంద శాతం రీయింబర్సుమెంట్స్ ఇస్తామని హామీ ఇచ్చి, పాత విధానంలో కూడా రీయింబర్సుమెంట్స్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు.తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యతలేని ప్రభుత్వాన్ని చూడలేదని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## కాంగ్రెస్ ఎంపీల ఓట్లు బీజేపీకి అమ్ముకున్న రేవంత్

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. కాంగ్రెస్ సీనియర్ జైరాం రమేష్ సుదర్శన్ రెడ్డికి 315 ఓట్లు పడ్డాయని ట్వీట్ చేశారు. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు మాత్రమే పడ్డాయి. మరి 15 ఓట్లు ఎటు వెళ్ళాయి. తెలంగాణ కాంగ్రెస్ ఎనిమిది మంది ఎంపీలు ఎన్డీఏ అభ్యర్థికి ఓట్లు వేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలు అయ్యాక మేము బీజేపీ అభ్యర్థికి ఓట్లు వేశామని కాంగ్రెస్ ఎంపీలు నిర్మలా సీతారామన్ ను కలిశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ 8 మంది ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌ను కలిశారు. క్రాస్ అయిన 15 ఓట్లలో 8 మంది తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఓట్లు ఉన్నాయని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు.తెలంగాణకు రేవంత్ రెడ్డి ద్రోహం చేశారు.

## వైఎస్ వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

కాంగ్రెస్ మాజీ ఎంపీ, దివంగత నాయకుడు వైఎస్ వివేకా హత్య కేసు విచారణపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీబీఐ దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టులో తాజాగా మరో పిటిషన్ దాఖలు చేయాలని సునీతకు సుప్రీం ధర్మాసనం సూచించింది. రెండు వారాల్లో పిటిషన్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పిటిషన్ దాఖలు చేసిన ఎనిమిది వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది జస్టిస్ ఎంఎం సుందరేష్ ధర్మాసనం. మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ధర్మాసనం ఆదేశించింది. సీబీఐ తదుపరి దర్యాప్తు కొనసాగించే విషయంలో ట్రయల్ కోర్టు నిర్ణయం వెలువడే వరకు అన్ని బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా వేసింది సుప్రీంకోర్టు. నాడు వివేకానంద రెడ్డి హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా తదుపరి దర్యాప్తు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కోర్టుకు సీబీఐ తెలిపింది. పిటిషనర్ ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేయాలని కోరుతున్నారని.. అందుకు కోర్టు తగిన ఆదేశాలిస్తే తాము దర్యాప్తు కొనసాగిస్తామని సీబీఐ పేర్కొంది. సీబీఐ అభిప్రాయాన్ని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు తెలిపారు.వైఎస్ వివేకా హత్య కేసులో తదుపరి విచారణకు సిద్ధమని సీబీఐ తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ముందు తమ వాదనలు వినిపించింది.

## వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

విజయవాడలో నిర్వహించ తలపెట్టిన 'విజయవాడ ఉత్సవ్' కార్యక్రమం టీడీపీ, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఉత్సవాల పేరుతో కూటమి ప్రభుత్వం విలువైన దేవాలయ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తోందని వైసీపీ ఆరోపిస్తుండగా, ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని టీడీపీ గట్టిగా బదులిస్తోంది.విజయవాడ గొల్లపూడిలోని గొడుగుపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన 39.99 ఎకరాల భూమిని లీజు పేరుతో శాశ్వతంగా కట్టబెట్టేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. పర్యాటక ప్రోత్సాహం, ఎగ్జిబిషన్ ముసుగులో ఈ భూములను కొట్టేయాలని చూస్తున్నారని, ఇందులో టీడీపీ నేతల ప్రమేయం కూడా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి అందిన ప్రతిపాదనల ప్రకారం, ఇందులో 5 ఎకరాలను గోల్ఫ్ ప్రాక్టీస్ రేంజ్‌కు, మిగిలిన 34.99 ఎకరాలను విజయవాడ ఉత్సవ్ కోసం శాశ్వత ఎగ్జిబిషన్ గ్రౌండ్‌గా కేటాయించబోతున్నారని ఆయన వివరించారు.వైసీపీ ఆరోపణలపై టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న తీవ్రంగా స్పందించారు.

## ప్రజలు ఆందోళన చెందవద్దు

తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలకు అనూహ్యంగా బ్రేకులు పడ్డాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు పేరుకుపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలను పూర్తిగా నిలిపివేశాయి. ఈ హఠాత్పరిణామంతో రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.తమకు ప్రభుత్వం నుంచి రూ.1,400 కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉందని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆరోపిస్తోంది. ఈ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. బకాయిలు చెల్లించేంత వరకు సేవలను పునరుద్ధరించేది లేదని ఆసుపత్రుల యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి.ఈ పరిణామంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఆరోగ్యశ్రీ సేవలను యథావిధిగా కొనసాగించాలని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలను ఆయన కోరారు. తాము కల్పించిన స్వేచ్ఛను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

## సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్స్

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సచివాలయంలో పనిచేసే 50 మంది సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోషన్లను ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అయితే, 2023లో గత ప్రభుత్వం అనాలోచితంగా ఉత్తర్వులు ఇవ్వడం వల్ల రెండు సంవత్సరాల పాటు ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు వచ్చాయని ఏపీ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది ప్రమోషన్లు పునరుద్ధరించినట్టు ప్రబుత్వ వర్గాలు చెబుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయం ద్వారా 50 మంది అధికారులకు ప్రమోషన్ వచ్చింది. త్వరలో మరో 100 - 150 మంది అధికారులకు కూడా ప్రమోషన్లకు మార్గం సుగమం అయింది. మొత్తంగా 50 మంది సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోషన్లను ఇస్తూ.. మరో 150 మంది అధికారులకు ప్రమోషన్ల మార్గాన్ని క్లియర్ చేస్తూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

# వీధిదీపాలు సర్పంచ్లకే నిర్వహణ బాధ్యత వారికే అప్పగింత

అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎస్ఈడీ లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవస రమున్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.

ఎంపీడీవో పర్యవేక్షణలో గ్రామాల ఎస్ఈడీ డ్యాష్ బోర్డు

రాత్రి పూట ఎల్ ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎస్ఈడీ డ్యాష్ బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎస్ఈడీ లైట్లున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎస్ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉందని అధికారులు సీఎంకు వివరించారు. అన్ని గ్రామాల్లో సర్పం చులకే వీటిని అప్పగిస్తే.. లైట్ల నిర్వహణ, విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని ఎస్ఈడీ లైట్లను హైద రాబాద్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 5.50 లక్షల ఎల్ఈడీ లైట్లు ఉన్నాయని, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ సీఎంకు నివేదించింది. గతంలో ఉన్న ఏజెన్సీ కాంట్రాక్టు ముగియటంతో ఇప్పుడు చాలాచోట్ల లైట్లు వెలగటం లేదని, నిర్వహణ కూడా సరిగా జరగలేదని అధికారులు నివేదించారు. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఎస్ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని సీఎం ఆదేశించారు.

ఎస్ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్ ల ఏర్పాటు

కొత్తగా ఎస్ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎల్ డీ తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కాగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించుకోవాలని సీఎం సూచించారు. ఎస్ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్స్ ల ఏర్పాటు, నిరంతరం అవి పనిచేస్తున్నాయా లేదా, ఏయే ప్రాంతాల్లో ఇబ్బందులున్నాయో తెలుసుకునేందుకు ప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలన్నారు. హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు ప్రతి నెలా రూ.8 కోట్ల కరెంటు బిల్లు చెల్లించాల్సి వస్తుందని, విద్యుత్తు ఆదా చేసేందుకు సోలార్ పవర్ వినియోగించే అంశాన్ని, అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. కోర్ అర్బన్ సిటీ ఏరియాతో పాటు అవుటర్ అవతల ఉన్న మున్సిపాలిటీల్లోనూ ఎస్ఈడీ లైట్ల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కోర్ అర్బన్ సిటీతో పాటు మున్సిపాలిటీల్లో ఎస్ఈడీ లైట్లకు కూడా టెండర్లు పిలవాలన్నారు.సిఎం వద్ద జరిగిన సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, జీ హెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీజన ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి ప్రకటన చేశారు?

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గ్రామాలలోని వీధిదీపాల నిర్వహణ బాధ్యతలను సర్పంచ్‌లకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. గ్రామస్థాయిలో స్వయంప్రతిపత్తిని పెంచాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వం ఈ నిర్ణయం గురించి ఎప్పుడు ప్రకటించింది?ఈ ప్రకటనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ప్రభుత్వ సమావేశంలో లేదా అధికారిక కార్యక్రమంలో వెల్లడించారు. పూర్తి అమలు తేదీ, మార్గదర్శకాలు త్వరలోనే విడుదల కానున్నాయి.

# స్వచ్ఛాంధ్రను ఉద్యమంగా చేపట్టాలి

పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. రెండో రోజు కొనసాగుతున్న కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్ఓపీ చేయాలన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవని మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారుఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఊరట కలిగించే ప్రకటన చేశారు. వడ్డీలేని విద్య రుణాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ రుణాలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పావలా వడ్డీ పథకంతో అనుసంధానిస్తామని చెప్పారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఇది అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ పథకం కింద రుణాల మంజూరుకు ఎటువంటి భద్రత అవసరం లేదని, 14 ఏళ్ల తర్వాత తిరిగి చెల్లించే వెసులుబాటు ఉంటుందన్నారు. నైపుణ్య శిక్షణ కోర్సులకూ ఈ పథకం వర్తించనుందని పేర్కొన్నారు. విద్యార్థులపై ఆర్థిక భారం పడకుండా పావలా వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ సందర్భంగా 'ఆడబిడ్డ నిధి' పథకాన్ని కూడా త్వరలో అమలు చేస్తామన్నారు. దీనిలో భాగంగా నెలకు రూ.1,500 చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు చెప్పారు. ఇది అమ్మాయిల చదువును ప్రోత్సహించడమే లక్ష్యంగా ఉండబోతుందని పేర్కొన్నారు.

ఆర్టీసీ ఆధునికీకరణ.. అన్ని ఏసీ బస్సులే లక్ష్యం

ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ఈవీ బస్సులను ప్రవేశపెట్టే పనిలో ప్రభుత్వం ఉన్నదన్నారు. వాణిజ్య సముదాయాలు, కార్గో సేవలు, ప్రకటనల ద్వారా ఆర్టీసీ ఆదాయాన్ని పెంచేందుకు కూడా ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. దేవుడి దయతో అన్ని బస్సులు ఏసీ బస్సులుగా మారే రోజులు దూరంలో లేవన్నారు.త్వరలో శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలను అందించనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. శ్మశాన వాటికల కోసం అవసరమైన స్థలాల కేటాయింపును కలెక్టర్లు ప్రాధాన్యంగా తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు జర్నలిస్టుల గృహ నిర్మాణ పథకాన్ని కూడా అమలు చేస్తామని చెప్పారు.

రజకుల కోసం ఆధునిక సదుపాయాలు

రాష్ట్రంలోని రజకుల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 25 మందికి మించి ఉన్న ప్రతి చోట ఆధునిక ధోబీఘాట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇస్త్రీ చేసుకునే కోసం షెడ్లు, సోలార్ లేదా విద్యుత్తుతో నడిచే తోపుడు బండ్లు, ఎలక్ట్రిక్ ఇస్త్రీ పెట్టెలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వడ్డెరుల కోసం క్వారీల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకుంటామన్నారు.

యూనివర్సల్ హెల్త్కార్డు, యువతకు ఉద్యోగ మేళాలు

రాష్ట్రంలో త్వరలోనే యూనివర్సల్ హెల్త్కార్డ్ అమలులోకి రానుంది. డిజిటల్ కార్డుల రూపంలో ఇది అందుబాటులోకి రానుందని ఏపీ సీఎం వెల్లడించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల కేవైసీ సమస్యలను పూర్తిగా పరిష్కరించాలన్నారు. ప్రతి జిల్లాలో యువతకు ఉపాధి కల్పించేలా జాబ్ మేళాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.క్రైస్తవులకు సంబంధించిన చర్చిల నిర్మాణానికి మరియు మరమ్మతులకు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. జెరూసలేం యాత్రికులకు కూడా ఆర్థిక సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. క్రైస్తవ ఆస్తుల అభివృద్ధికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసే అంశంపై చర్చ జరిపి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# తితిదే ఆధ్వర్యంలో ఏపీ వ్యాప్తంగా 1000 ఆలయాల నిర్మాణం

ఆయన మీడియాకు వెల్లడించారు. మతమార్పిడుల కట్టడికి శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మిస్తామన్నారు. ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిపిన ఆయన.. తొలిసారిగా బ్రహ్మోత్సవాలను ఇస్రో పరిశీలించబోతున్నట్లు చెప్పారు."ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. 24 నుంచి అక్టోబరు 2 వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈనెల 24న మీనలగ్నంలో ధ్వజారోహణం, అనంతరం సీఎం చంద్రబాబు దంపతులు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. పది రోజులపాటు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబోతున్నాం. ఈనెల 28న శ్రీవారి గరుడసేవకు 3 లక్షల మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నాం. చిన్నపిల్లలు తప్పిపోకుండా జియో ట్యాగింగ్ విధానం అమలు చేయబోతున్నాం" అని బీఆర్ నాయుడు తెలిపారు. అంతకుముందు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులతో కలిపి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ని బీఆర్ నాయుడు విడుదల చేశారుతిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)పై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ధార్మిక సంస్థ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఇకపై అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వారిపై క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాలక మండలి సమావేశంలో తీర్మానం చేశామన్నారు.మంగళవారం టీటీడీ పాలక మండలి సమావేశమైంది. ఈ సమావేశం ముగిసిన అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల వేళ.. వాహన సేవను తిలకించెందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ పాలక మండలి నియమించిన తర్వాత జరుగుతున్న మొదటి బ్రహ్మోత్సవమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. సెప్టెంబర్ 24వ తేదీ సాయంత్రం సీఎం చంద్రబాబు నాయుడు వారికీ పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అదే రోజు.. 2026 క్యాలెండరు, డైరీలను ఆయన ఆవిష్కరిస్తారని చెప్పారు. ఇక సెప్టెంబర్ 25వ తేదీ ఉదయం యాత్రి సముదాయాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు.ఇక ఇస్రో సౌజన్యంతో క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. అలాగే తిరుమలలో విద్యుత్, పుష్పాలంకరణను అత్యంత సుందరంగా చేపడుతున్నట్లు వివరించారు. గరుడ సేవ రోజు.. మూడు నుంచి నాలుగు లక్షల మంది భక్తులు తిరుమలకు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.అనుమతించబోమన్నారు. ఆ రోజుల్లో ఈ లేఖలను రద్దు చేశామని చెప్పారు. దాదాపు 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్‌గా పెట్టుకున్నామన్నారు. తిరుపతిలో అదనంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు ఎల్ఈడి స్క్రీన్‌లను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జరిగే బ్రహ్మోత్సవాలకు కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఇక శ్రీవారి మెట్టు దారిలో 24 గంటలు భక్తులను అనుమతిస్తామని స్పష్టం చేశారు. ముంబాయికీ చెందిన వారితో శ్రీవారి బ్రహ్మో త్సవాలను చిత్రీకరిస్తామన్నారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో కర్ణాటకలో 7ఎకరాల్లో శ్రీవారి ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అనంతవరంలోని శ్రీవారి ఆలయంలో రూ. 7.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు దళిత వాడల్లో రూ. 10 నుంచి రూ. 20 లక్షల నిధులతో 1000 ఆలయాలు నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సంగతి తెలిసిందే.ఈ పర్యటన నేపథ్యంలో రాహుల్ అక్కడి పోలీసులపై ఫైర్ అయ్యారు. అక్కడ ఉన్న ఓ సరిహద్దు గ్రామాన్ని సందర్శించేందుకు పోలీసులు అభ్యంతరం తెలపడమే అందుకు కారణంగా తెలుస్తోంది.అసలేం జరిగిందంటే.. గురుదాస్‌పుర్‌లోని రావి నది అవతల ఉన్న సరిహద్దు గ్రామమైన తూర్‌లోని వరద బాధితులను కలవాలని రాహుల్ అనుకున్నారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా పంజాబ్ పోలీసులు అందుకు నిరాకరించారు. ఈక్రమంలోనే రాహుల్ వారిపై విరుచుకుపడ్డారు.భారత భూభాగంలోనే నన్ను సురక్షితంగా ఉంచలేమని చెబుతున్నారా?. మిమ్మల్ని రక్షించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. కానీ, రావి నది అవతల ఉన్న గ్రామాన్ని చూపిస్తూ.. భారతదేశం అని చెబుతున్నారు. ఇది భారత్ కాదా?. మీరు రక్షించలేనందున నన్ను అక్కడికి వెళ్లొద్దని చెబుతున్నారా? అంటూ ఆయన పోలీసులపై విరుచుకుపడ్డారు.

# శ్రీమహావిష్ణువు విగ్రహానికి ఘోర అపచారం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే అలిపిరి నడకమార్గం వద్ద శ్రీమహావిష్ణువు విగ్రహాన్ని టీటీడీ యాజమాన్యం నిర్లక్ష్యంగా పడేసిందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను విడుదల చేశారు.అలిపిరిలోని పాత చెక్ పాయింట్ వద్ద ఉన్న కారు పార్కింగ్ ప్రాంతంలో మలమూత్రాలు, మద్యం సీసాలు పడేసే చోట విష్ణుమూర్తి విగ్రహాన్ని వదిలేయడం దారుణమని భూమన ఆవేదన చెందారు. ఆ విగ్రహాన్ని చూస్తుంటే కన్నీళ్లు ఆగడం లేదని ఆయన వాపోయారు. హైందవ ధర్మం పట్ల, హిందూ దేవతల విగ్రహాల పట్ల ప్రస్తుత టీటీడీ యాజమాన్యం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన మండిపడ్డారు.ఈ ఘటనకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్, పాలకమండలి సభ్యులు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ తీవ్రమైన విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించాలని కోరారు. హిందుత్వ సంస్థలు, మఠాధిపతులు ఈ అపచారాన్ని గమనించి మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. టీటీడీ నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ, విగ్రహం ఉన్న ప్రదేశాన్ని చూపిస్తూ ఆయన వీడియో విడుదల చేశారు. తిరుమల శ్రీవారి అనుగ్రహంతోనే తాను రెండుసార్లు టీటీడీ చైర్మన్‌గా, మూడుసార్లు బోర్డు సభ్యుడిని అయ్యానని.. అలాంటి తనపై ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ఎవరూ నమ్మరని టీటీడీ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి చెబుతున్నారు. అలిపిరి వద్ద స్వామివారి విగ్రహానికి అపచారం జరిగిన పరిణామంపై ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. అలిపిరి వద్ద ఘోర అపచారం జరిగింది. అది చెబితే నాపై కేసు పెడతామని బెదిరిస్తున్నారు. ఆది శ్రీవారి విగ్రహం కాదని.. శనీశ్వర విగ్రహం అని అంటున్నారు. శిల్పి చెక్కి పడేశాడని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. శంఖు చక్రాలు ధరించిన విగ్రహం శని విగ్రహం ఎలా అవుతుంది?. శని విగ్రహానికి విల్లు, బాణం ఉంటుంది. కాబట్టి.. అది ముమ్మాటికీ శ్రీ మహావిష్ణువు విగ్రహమే. నిఘా వ్యవస్థ పూర్తిగా విఫలమైంది. ఏడాదిన్నర కాలంగా మీరు ఏమి చేస్తున్నారు?. వైఖానస ఆగమ సత్రం తెలియని వాళ్ళు నాపై అసత్యాలు మాట్లాడుతున్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తేనే దైవానుగ్రహంతో బోర్డు సభ్యుల్యయ్యాం అని మీరు చెప్పుకుంటున్నారు. అదే స్వామివారి అనుగ్రహంతో రెండుసార్లు చైర్మన్, మూడుసార్లు బోర్డు సభ్యుడిని అయ్యాను నేను. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపినా వాస్తవాలే చెబుతుంటాను నేను. హిందూ ధర్మం పట్ల పూర్తి నమ్మకం ఉన్నవాడిని. కాబట్టి నాపై ఎన్నిసార్లు.. ఎంత దుష్ప్రచారం చేసినా ఎవ్వరు నమ్మరు. రాజకీయాలు కంటే నాకు హిందూ ధర్మ పరిరక్షణే నాకు ముఖ్యం. నేను నాయకుడ్ని కాదు.. స్వచ్ఛమైన హిందువును అని భూమన ఉద్ఘాటించారు.భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన బిహార్ అంటే బీడీ అంటూ ప్రతిపక్ష నాయకులు చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బిహార్‌లో తయారైన రైలింజిన్లు ఆఫ్రికా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ విషయం కాంగ్రెస్, ఆర్జేడీ నేతలకు నచ్చడం లేదు. బిహార్‌లో అభివృద్ధి ఛాయలు కనిపించినప్పుడల్లా ఈ నేతలు చెలరేగిపోతున్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు ఏకమై బిహార్‌ను బీడీతో పోలుస్తూ సోషల్ మీడియా వేదికలపై చెలరేగిపోతున్నారు'అని ఆయన అన్నారు. 'ఈ రెండు పార్టీల నేతలు సొంత కుటుంబసభ్యుల గురించే ఎప్పుడూ ఆందోళన చెందుతుంటారు. మీ కుటుంబం సంక్షేమం వారికి పట్టదు. కానీ, మోదీకి మీరందరూ కుటుంబ సభ్యులే. అందుకే సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ అని మోదీ అంటున్నారు. మీ కుటుంబం, సంక్షేమం, మీ బాగోగుల గురించి శ్రద్ధ తీసుకుంటున్నారు'అని తెలిపారు. బిహార్, పశ్చిమబెంగాల్, అస్సాం వంటి రాష్ట్రాల్లో అక్రమ వలసదారులకు ప్రతిపక్షాలు అండగా నిలుస్తున్నా యని, వీటి తీరుతో ఆయా రా ష్ట్రాల జనాభాలో తీరుతెన్నుల్లో తీ వ్రమైన మార్పులు సంభవిస్తున్నా యని ఆయన హెచ్చరించారు. ఆయా రాష్ట్రాల్లోని వారు తమ తోబుట్టువులు, కుమార్తెల ఆత్మ గౌరవం గురించి ఆందోళన చెందుతున్నారని తెలిపారు.దేశ భద్రత, వనరులను ప్రతిపక్షాలు ఫణంగా పెడుతున్నాయని ప్రధాని మోదీ విమర్శించారు. విదేశాల నుంచి అందుతున్న మద్దతుతో వలసదారులకు మద్దతుగా యాత్రలు నిర్వహిస్తూ నినాదాలు చేస్తూ నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారంటూ కాంగ్రెస్ చేపట్టిన ఓటర్ అధికార యాత్రనుద్దేశిస్తూ నిప్పులు చెరిగారు. ప్రతి చొరబాటుదారునూ దేశం నుంచి వెళ్లగొట్టేందుకు ఎన్డీఏ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.40 వేల కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించారు. పుర్నియా ఎయిర్‌పోర్టులో కొత్తగా అభివృద్ధి పర్చిన టెర్మినల్ భవన సముదాయాన్ని ప్రారంభించారు. పుర్నియా%-%కోల్‌కతా మార్గంలో మొదటి విమానాన్ని జెండా ఊపి ప్రారంభించారు. మఖానా రంగం అభివృద్ధికి నేషనల్ మఖానా బోర్డు ద్వారా రూ.475 కోట్లు వెచ్చిస్తా మని ప్రకటించారు. భాగల్పూర్‌లో రూ.25 వేల కోట్లతో నిర్మించే థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు, రూ.2,680 కోట్ల కోసి-మెచి ఇంట్రా స్టేట్ రివర్ లింకు ప్రాజెక్టుకు శంకుస్థాపనలు చేశారు. బిహార్‌లో వలస చొరబాట్లు పెరగడానికి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలే కారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు.

# ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్.. తమ్సా మహోగ్రరూపంతో రెడ్ అలర్ట్

ప్రవహిస్తోంది. దీంతో రెడ్ అలర్ట్ జారీ చేశారు. వరదల ధాటికి ఇద్దరు గల్లంతు కాగా.. వాళ్ల ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. పలు నివాసాలు.. దుకాణ సముదాయాలు నీట మునిగి నాశనం అయ్యాయి. కార్లు, ఇతర వాహనాలు కొట్టుకుపోయాయి.రాత్రి కురిసిన వానకు భారీగా వరద చేరడంతో తపకేశ్వర్ మహాదేవ్ ఆలయం దగ్గర తమ్సా నది మహోగ్రరూపంతో ప్రవహిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానతో.. నీటి మట్టం అంతకంతకు పెరిగిపోతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ కుంకుమ్ జోషి పర్యవేక్షణలో రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పీడబ్ల్యూడీ సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంతో ఇవాళ అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. మరోవైపు సీఎం పుష్కర్ సింగ్ ధామీ అధికార యంత్రాంగం ద్వారా అక్కడి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు.. డెహ్రాడూన్ క్లౌడ్‌బరస్ట్‌తో రిషికేష్‌లోని చంద్రభాగా నది ప్రవాహం కూడా పెరుగుతోంది. దీంతో తీర ప్రాంత ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేశారు. నదిలో చిక్కుకుపోయిన ముగ్గురిని రక్షించే ఎన్డీఆర్ఎఫ్ సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. ఇంకోవైపు.. పితోరాఘడ్ జిల్లాలో భారీగా కొండచరియలు విరిగిపడడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఉత్తరకాశీ, చమోలీ, రుద్రప్రయాగ, పౌరీ, భాగేశ్వర్, నైనిటాల్ జిల్లాల్లో ఈ వర్షాకాలం సీజన్‌లో క్లౌడ్ బరస్ట్‌లు సంభవించాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటిదాకా ప్రకృతి విపత్తులతో 85 మంది మరణించగా.. 128 మంది గాయపడ్డారు. మరో 94 మంది ఆచూకీ లేకుండా పోయారు. సెప్టెంబర్ 11వ తేదీన ప్రధాని మోదీ డెహ్రాడూన్‌ను సందర్శించి.. సహాయక చర్యలను సమీక్షించారు. వరద ప్రభావిత ప్రాంతాలకు 1,200 కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించారు.

అఖండ భూమి
గురువారం 18-09-2025

# 70 లీటర్ల నాటుసారతో వ్యక్తి అరెస్టు

**ముంప ఎస్సై శంకర్ రావు**



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నాటు సారా తయారుచేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని స్వాధీనం చేసుకోవడం జరిగిందని శంకర్రావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి వివరాలు ఇలా ఉన్నాయి నాటు సారా తయారుచేసి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారని తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడి చేసి పిట్లం రాంబాబు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని 70 లీటర్ల సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు ఈ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఎస్ఐ అన్నారు. చట్ట వ్యతిరేకమైన మద్యం తయారీ రవాణా అమ్మకాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇలాంటి చెత్త విరుద్ధ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే పోలీసులకు అందివ్వాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## నరేంద్ర మోడీ పుట్టినరోజు
# మొక్కలు నాటిన ఉపాధ్యాయులు

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి అప్పలనాయుడు**



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలో శరభన్నపాలెం జి టి డబ్ల్యు ఏ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి అప్పలనాయుడు మొక్కను సోమవారం నాటారు. నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మహా గని మొక్కను నాటడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు అప్పలనాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్, రమేష్, వీరబాబు, తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పరిషత్ కార్యాలయం కలువాయి నందు విశ్వకర్మ జయంతి వేడుకలు



**సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.శైలజ గారి అధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. శైలజ, పరిపాలన అధికారి టి. వి. శివ కుమార్ డిప్యూటీ ఎంపీడీవో జి.వి. రమేశ్ బాబు, మండల పరిషత్ సీనియర్ సహాయకులు ఎం. రమేష్ బాబు, జూనియర్ సహాయకులు కె. వి. శ్రీనివాస్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారినీ దర్శించుకున్న రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఏపీ టీజీ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్



**మార్కాపురం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** బుధవారం రోజు కృష్ణాజిల్లా మోపిదేవి మండలం లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం లో వారినీ ప్రత్యేకంగా దర్శించుకోనీ , ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నవారిలో అధ్యక్షులు దేవలూటి శంకర్ , ప్రధాన కార్యదర్శి మోపిదేవి శ్రీనివాస్ తో కలిసి స్వామి వారినీ దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శంకర్, మోపిదేవి శ్రీనివాస్, వేణు తదితరులు కూడా పాల్గొనారు.స్వామి వారి ఆశీస్సులు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఎప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

## ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్" జయంతి వేడుకలు

**ఆయన సేవలను కొనియాడిన టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు**



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఆయన చిత్ర పటానికి టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ సేవలను ఘనంగా వివరించారు. కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షుడు ముత్తలూరి మల్లికార్జున చారి తోపాటు మండల విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు జమ్మోజు వెంకటేశ్వర చారి, టిడిపి నాయకులు వేగినాటి శ్రీనివాస్, మూడవత్ మంత్రునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో ప్రజాపాలనదినోత్సవ వేడుకలు



**రంగారెడ్డి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** దేశభక్తి వేడుకలో సైబరాబాద్, సైబరాబాద్ కమిషనర్, అవినాష్ మొహంతి, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో బుధవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు, ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాముఖ్యతను సూచించారు, ఈ కార్యక్రమానికి డాక్టర్ గజారావు భూపల్, ఐపిఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), సైబరాబాద్, డిసిపిఎస్, ఎడిసిపిఎస్, ఎసిపిఎస్, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంత్రి సిబ్బంది, గొప్ప ఉత్సాహంతో పాల్గొన్నారు .



# చొప్పెల్ల పాత పోస్టాఫీస్ వీధిలో భారీ అన్నసమారాధన





**ఆలమూరు, సెప్టెంబరు 17 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో బుధవారం పాత పోస్టాఫీస్ వీధిలోని శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ వారు భారీ అన్న సమారాధన నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా జరిగిన అన్నసమారాధన నిమిత్తం కమిటీ వారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 6వేల మందికి భారీ అన్న సమారాధన చేశారు.ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి దాతల సహకారంతో నవరాత్రి ఉత్సవాలు జరుపుచున్నామని,అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా జరిగినదని,ఈ కార్యక్రమాలకు సహకరించిన అందరికి ధన్యవాదములు తెలియజేస్తున్నామని సిద్ధి వినాయక కమిటీ వారు అన్నారు.

# హామీల అమల్లో కూటమిప్రభుత్వ మరో ఘనత

**డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి**
**హామీల అమల్లో కూటమిప్రభుత్వ మరో ఘనత సాధించిందని**
**ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంలో**
**చంద్రబాబు ప్రభుత్వం మరో ఘనత సాధించింది**
**తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు**
**డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి అన్నారు**
**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ**
**టీడీపీ అంటే డీఎస్సీ డీఎస్సీ అంటే టీడీపీ**



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బదుగు కృష్ణ సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అని మరోసారి నిరూపితమైంది. నేడు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీకి కార్యరూపమిచ్చి హామీ పరిపూర్ణం చేసిన ఘనత మన కూటమి ప్రభుత్వందే.గత ప్రభుత్వం దగా డీఎస్సీతో నిరుద్యోగుల్ని వంచిస్తే.. లోకేశ్ మెగా డీఎస్సీతో వారి కలలు నిజం చేశాడు. 100కు పైగాన్యాయ వివాదాలను అధిగమించి కేవలం 150 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేయడం అసామాన్యం.. అనితరసాధ్యం. యువత కలలు నిజం చేసిన ఘనత కూటమి ప్రభుత్వందే.ఏటా మెగాడీఎస్సీ అమలు చేస్తానని చెప్పిన గత ప్రభుత్వం ఐదేళ్ల అధికారంలో ఒక్కటి కూడా నిర్వహించలేదు. 1994 నుంచి నేటివరకు టీడీపీ హయాంలోనే రాష్ట్రంలో 2లక్షల (1,96,219) టీచర్ పోస్టులు భర్తీకావడం చారిత్రాత్మక మైలురాయి అనే చెప్పాలి. నాడు-నేడు పేరుతో రాష్ట్ర విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన గత ప్రభుత్వ అనాలోచిత విధానాల స్థానంలో లోకేశ్ ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలు రాష్ట్ర విద్యారంగాన్ని జాతీయస్థాయిలో పురోగమింపచేస్తున్నాయి. విద్యారంగాన్ని వృద్ధిచేయడమంటే పాఠశాలలకు రంగులు వేయడం కాదని, భావిభారత పౌరులైన చిన్నారుల ప్రతిభాపాటవాలను పెంపొందించడమనే సత్యాన్ని లోకేశ్ అక్షరాలా నిజం చేశారు.. ప్రాథమిక స్థాయి నుంచే విద్యాబోధనలో నూతన పాఠ్యాంశాలు, సాంకేతిక విద్యకు ప్రాధాన్యమిస్తూ చిన్నారుల జీవితాలను సన్మార్గంలో నడిపిస్తున్నారు. ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించే క్రమంలో గతప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుబడుల విద్యావిధానం స్థానంలో లోకేశ్ 9 బడుల విధానాన్ని ప్రవేశపెట్టారు. విద్యవిలువ తెలిసిన వ్యక్తి కనుకే, రాష్ట్ర విద్యారంగం లోకేశ్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలిచే దిశగా ముందుకు సాగుతోంది. మెగా డీఎస్సీ విజేతలకు అభినందనలు తెలుపుతూనే... ఎంపిక కాని అభ్యర్థులు దిగులుపడొద్దని తాను మాటిచ్చినట్టుగా ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని... ఈసారి అవకాశాన్ని అందుకోడానికి మరింత పట్టుదలతో సిద్ధం కావాలని మంత్రి లోకేష్ యువతకు పిలుపునిచ్చారు అని డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు తెలిపారు.

# గొల్లపల్లి మరియు దుపాడు -2 గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**త్రిపురాంతకం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని గొల్లపల్లి మరియు కేసినేనిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి.సంగమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి.సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రతి రైతు వేసిన పంటను గ్రామ వ్యవసాయ సహాయకులు చేత పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. కౌలు సాగుదారు హక్కు పత్రం కలిగిన రైతులు కూడా పంట నమోదు చేయించుకోవాలని అప్పుడు మాత్రమే ప్రభుత్వం వారు అందించే పథకాలకు అర్హులు అవుతారని తెలియజేశారు. అలాగే ఈ సంవత్సరం నుండి 100 % పంట నమోదు జరగాలని తెలియజేసారు.. ఆర్ .ఎస్. కె పరిధిలో కేటాయించిన సర్వే నంబర్స్ లలో అన్ని ల్యాండ్ పార్సెల్స్ కంప్లీట్ చేయాలనీ అక్కడ వున్నా ఆర్. ఎస్ .కె సిబ్బందికి తెలియజేసారు.పంట వేసిన ప్రతి రైతు ఆయా గ్రామంలోని ఆర్. ఎస్. కె. సిబ్బంది ద్వారా తమకు కావాల్సిన ఎరువుల్ని ముందుగా బుకింగ్ చేసుకోవచ్చని కావలసిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే యూరియా వాడకాన్ని తగ్గించాలని, నత్రజని ఎరువులు అధికంగా వేయటం వలన పంటకు పురుగులు మరియు తెగుళ్ళు అధికంగా ఆశిస్తాయని తెలియజేసారు.యూరియా కి బదులుగా అవసరాన్ని బట్టి నానో యూరియా వాడాలని తెలియజేసారు...ఈ కార్యక్రమానికి వి.ఏ ఏలు ఆర్.మంత్రు నాయక్, ఎస్.జాషువా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ కోసం తైక్వాండో దోహదపడుతుంది !!!

**మెడల్స్ సాధించిన తైక్వాండో విద్యార్థులను**
**అభినందించిన తహసిల్దార్ దేవా సింగ్ రాష్ట్రస్థాయి**
**తైక్వాండో పోటీలలో గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం**



**నాంపల్లి మండలం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థులకు ఆత్మరక్షణ పెరగడంతో పాటు, శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని నాంపల్లి తహసిల్దార్ గూగులోత్ దేవా సింగ్ అన్నారు. ఈ నెల 12,13,14 తేదీ లలో గద్వాలలో రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు జరిగినవి. ఇట్టి పోటీలలో నాంపల్లి మండల కేంద్రంకు చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించారు. రాష్ట్రస్థాయి పతకాలు సాధించిన విద్యార్థుల్లో కె. నిఖిల్ ఐదవ తరగతి బంగారు పతకం, ఈ. దేవ వర్షిని మూడవ తరగతి కాంస్య పతకం, బి. లలిత మూడవ తరగతి కాంస్య పథకం లను ముగ్గురు విద్యార్థులు సాధించారు. పతకాలను సాధించిన విద్యార్థులకు మంగళవారం నాడు నాంపల్లి తహసిల్దారు గూగులోత్ దేవా సింగ్ మెడల్స్ ను, సర్టిఫికెట్స్ లను అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ పోటీలలో డి. అక్షిత్ ఐదవ తరగతి, ఈ. దేవానంద్ మూడవ తరగతి, పి. హర్షవర్ధన్ 5వ తరగతి, సి.హెచ్. నిశాంత్ ఆరవ తరగతి, పి.అభయ్ రామ్ ఆరవ తరగతి, ఎ. కీర్తన కుమారి మూడవ తరగతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించి నాంపల్లికి, చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, రామేశ్వరి, ట్రైనర్ రమేష్, గాదెపాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

**విధివిధానాలను రూపొందించాలని మంత్రి ఆదేశాలు**
**జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: పొంగులేటి**

**సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షే మం కోసం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూ పొందించాలని అధికారులను ఆదేశిం చారు. ఇవాళ సచివాలయంలో హౌంశా ఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి, ఐ%డ%పీ ఆర్ స్పెషల్ కమిషనర్ సీహెచ్. ప్రి యాంక, సీపీఆర్వో జీ.మల్సూర్తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్న లిస్ట హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డు లు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుందని, ఇందు కోసం హైపవర్ కమిటీని కూడా పునరుద్ధరించా లని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందు కు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమి టీని కూడా పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుం దో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధి కారులకు సూచించారు.



జర్నలిస్టుల నుం చి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యే క వెబ్ సైట్ను తక్షణమే రూపొందించా లని అధికారులకు సూచించారు...

# ఇందిరమ్మ ఇండ్ల పేరిట.. ఇసుక అక్రమ రవాణా

**సాయిగోని బాయి గ్రామ చివర్లలో ఇసుక రీచులు ఏర్పాటు**
**రాత్రి సమయంలో హైదరాబాద్కు తరలింపు**
**పట్టించుకోని అధికారులు**



**మునుగోడు మండలం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులకు ఉచిత ఇసుక రవాణా చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. దీనిని ఆసరగా .. తీసుకున్న కొంతమంది ఇసుక వ్యాపారులు అక్రమ రవాణా చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసమని ఇసుక బుకింగ్ చేసుకుంటున్నారు. మునుగోడు మండలంలోని చల్మెడ గ్రామ చివరలోని సాయిగోని బాయి గ్రామ చివర్లలో ఇసుక రీచుల ఏర్పాటు రాత్రి సమయంలో జేసీబీలతో లారీల్లో ఇసుకను లోడు చేసి హైదరాబాద్కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు ఇందిరమ్మ ఇండ్లకు పర్మిషన్ ఇచ్చుడే తప్ప పరిశీలన చేయకపోవడంతో ట్రాక్టర్ యజమానులకు ఇసుక వ్యాపారులు ఇచ్చే అదనపు పైసలకు ఆశపడి ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక రీచులు ఏర్పాటు చేసిన ఇసుక వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని సీజ్ చేయాలని వివిధ పార్టీల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఎస్ బి ఆర్ఎఫ్ సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల జిల్లాలో కురిసిన అధిక వర్షాలతో సంభవించిన వరదల సందర్భంగా జిల్లాలో తమ అత్యుత్తమ సేవలను అందించిన ఎస్బిఆర్ఎఫ్ సిబ్బందిని బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అభినందించారు. కామారెడ్డి కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో ఎస్డిఆర్ఎఫ్, ఎస్పీ ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను కలవగా జిల్లా కలెక్టర్ వరదల సమయంలో వారు అందించిన సేవలను కొనియాడారు. జిల్లా ప్రజల తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు తప్పుడు వాగ్దానాలు ఇచ్చే నాయకులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు

**అక్రమ నిర్మాణాలను కూల్చివేయడానికి జిహెచ్ఎంసి చర్యలు తీసుకోవాలి...**
**ప్రభుత్వ రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు తప్పుడు వాగ్దానాలు ఇచ్చి, అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగితే, ఆ వ్యక్తిపై కింది చర్యలు తీసుకోవచ్చు**









**రంగారెడ్డి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అక్రమ నిర్మాణాల సీజ్, కూల్చివేత జీహెచ్ఎంసీ వంటి సంబంధిత మున్సిపల్ శాఖలు అనుమతి లేకుండా ఉండే లేదా అనుమతికి భిన్నంగా నిర్మించబడిన భవనాలను సీజ్ చేయవచ్చు. వీటిని కూల్చివేత చర్యలు కూడా తీసుకోవచ్చు. ఈ చర్యల కోసం షోకాజ్ నోటీసులు ఇవ్వడం కూడా జరగవచ్చు.న్యాయాలను ఉల్లంఘించడం పై విదేశ్య చర్యలు - అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి (మోసపూరిత వాగ్దానంతో) అనుమతి పొందినట్లయితే, అది తనిఖీలు, నేర శిక్ష చర్యలకు దారితీస్తుంది. ఇది మున్సిపల్ లేదా రాష్ట్ర పాలనా చట్టాల క్రింద జరగాల్సిన ప్రక్రియ. ఫిర్యాదు చేయడం - అక్రమ నిర్మాణాలపై ఎవరు అయినా స్థానిక అధికారులకు, జీహెచ్ఎంసీ, రాష్ట్ర హైకోర్టు హక్కుల కమిషన్ వంటి విభాగాలకు ఫిర్యాదు చేయవచ్చు.ప్రశ్నించిన వ్యక్తిపై దర్యాప్తు, పేర్కొన్న నష్టం పరిహారం - ప్రభుత్వ భూలో అక్రమంగా నిర్మాణాలు చేయించుకుని ప్రజలకు నష్టం కలిగిస్తే, బాధితులు సంబంధిత అధికారులకు కాలక్షేపం లేకుండా ఫిర్యాదు చేసి, న్యాయపరమైన ఉపాయాలు కన్విన్ చేయొచ్చు. ఈ చర్యలు రాజీవ్ గృహకల్పల నుండి లబ్ధి పొందిన వ్యక్తుల హక్కులను రక్షించేందుకు, ప్రభుత్వ పథకాలకు వ్యతిరేకంగా జరిగిన అక్రమాలు పట్ల కఠినంగా ఉండేందుకు ముఖ్యమైనవి.అందుకుగాను, తప్పుడు వాగ్దానాలు ఇచ్చిన, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తిపై సంబంధిత మున్సిపల్ శాఖకు ఫిర్యాదు చేసి, వారు దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవటం సముచితం. అవసరమైతే, న్యాయ మార్గంలో కూడ ఫిర్యాదులు చేయవచ్చు. ఇలా చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు తగ్గ బాధితులకు న్యాయం కనబడచ్చు.ఈ వివరాలు సమకాలీన ప్రభుత్వ, మున్సిపల్, హైకోర్టు ఉత్తర్వుల ఆధారంగా చెప్పబడుతున్నాయి.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా 96 యూనిట్ల రక్త సేకరణ...

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప రాజకీయ చతురత కలిగిన మేధావి భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని,96 మంది రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని రక్తదానం చేసిన వారి ప్రాణాలను కాపాడాలని,ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఉద్దేశంతో రక్తదాతలకు హెల్మెట్ లను అందజేయడం జరిగింది. ఈ శిబిరంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.రక్తదాతలకు కామారెడ్డి రైల్వే ఎస్ఐ సాధు లింబాద్రి ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,ఎస్సై సాధు లింబాద్రి లను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ అమృత దత్తాద్రి,సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు సురేష్,ప్రభాకర్ బద్దం నిశాంత్ రెడ్డి,జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే




సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలి.....

సిపిఐ జిల్లా నాయకులు ఇమ్రాన్....

**భువనగిరి సెప్టెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్ అన్నారు. బుధవారం నాడు తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజల పక్షాన నిలిచి నాలుగువేల మంది కమ్యూనిస్టు యోధులు అమరులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు వక్రీకరించేందుకు చేస్తున్న కుట్లను సహించేది లేదని హెచ్చరించారు. మతోన్మాదుల కుట్రలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవ చరిత్ర ఎన్నటికీ చెరిగిపోదని ధీమా వ్యక్తం చేశారు. ఆ పోరాట స్ఫూర్తితోనే నిత్యం ఈ ప్రాంత ప్రజల గుండెల్లో తిరుగుబాటు చైతన్యాన్ని రగిలిస్తుందని అన్నారు. పాలక ప్రభుత్వాలు, పెత్తందారులు, భూస్వాములు, పెట్టుబడిదారుల శ్రమదోపిడి ఉన్నంతకాలం అరుణ పతాకం రెపరెపలాడుతుందని చెప్పారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు చేసిన పోరాటాల ఫలితమే నేటికీ పాలక ప్రభుత్వాలకు కమ్యూనిస్టుల పేరు ప్రస్తావించడానికి సైతం భయం వేస్తుందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం చరిత్రను పాఠ్యాంశాలలో చేర్పించాలని డిమాండ్ చేశారు. 1947 సెప్టెంబర్ 11న రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముఖం మొయినదిన్ లతోపాటు కమ్యూనిస్టు నాయకులు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణ పోరాటానికి ఉండే నిజాం తాబేదారులు, జాగీర్దార్ లు, దొరలు, దేశ్ ముఖ్, భూస్వాముల విచ్చలవిడిగా ప్రజలపై దోపిడీ, దౌర్జన్యాలు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సమర శంకరం పూరించాలని అన్నారు. ఈ పోరాటంలో 4,000 మంది అమరులు తమ ప్రాణాలను పణంగా పెట్టి, నిజాం రాజును గద్దె దింపి, తెలంగాణను భారత యూనియన్ లో విలీనం చేశారని వివరించారు. ఈ పోరాటానికి నాయకత్వం వహించి, పోరాటాన్ని విజయవంతం చేసేందుకు కమ్యూనిస్టు నాయకులు చేసిన కృషి, పోరాటాన్ని యావత్తు ప్రపంచం ఆదర్శంగా తీసుకుందని అన్నారు. కమ్యూనిస్టు నాయకుల పోరాటపలతమే పది లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు దక్కి, 4వేల గ్రామాలు గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాయని తెలిపారు. అంతటి త్యాగం చేసిన కమ్యూనిస్టు పార్టీ పోరాటాన్ని నేటి బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు చరిత్రలో వక్రీకరించేందుకు కుట్రలు చేస్తూ, హిందూ, ముస్లిం గొడవగా చిత్రీకరించేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఘనబోయిన వెంకటేష్, నాయకులు చింతల మల్లేష్, ముంతాజ్ బేగం, గొరవంతుల శ్రీనివాస్, మాదుగుల స్వామి, ముదిగొండ బసవయ్య, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, పిన్నాం జగన్, నరసింహ, కృష్ణ, రాములు, తదితరులు పాల్గొన్నారు....

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా 96 యూనిట్ల రక్త సేకరణ...

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జీవనజ్యోతి సేవా సంఘం, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి బ్లడ్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 96 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప రాజకీయ చతురత కలిగిన మేధావి భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని,96 మంది రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని రక్తదానం చేసిన వారి ప్రాణాలను కాపాడాలని,ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఉద్దేశంతో రక్తదాతలకు హెల్మెట్లను అందించారు.ఈ శిబిరంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.రక్తదాతలకు కామారెడ్డి రైల్వే ఎస్ఐ సాధు లింబాద్రి ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి,ఎస్సై సాధు లింబాద్రి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ అమృత దత్తాద్రి,సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు సురేష్,ప్రభాకర్



బద్దం నిశాంత్ రెడ్డి,జీవన్,వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

# దేశ ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన పుల్లలచెరువు మండల బిజెపి కన్వీనర్ మల్లికార్జునరావు

**పుల్లలచెరువు సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల కన్వీనర్.యు. పద్మ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ జన్మ దినోత్సవ కార్యక్రమం ఘనంగా మండలంలో నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ప్రధాని నరేంద్ర మోడీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బిజెపి పార్టీ మండల కన్వీనర్ .యు. పద్మ మల్లికార్జునరావు మాట్లాడుతూ నరేంద్ర దామోదరదాస్ మోడీ'(జననం 1950 సెప్టెంబరు 17) ఒక భారతీయ రాజకీయ నాయకుడు, ఆయన భారత ప్రధాన మంత్రి 2014 నుండి పనిచేశారు. మోడీ 2001 నుండి 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. పార్లమెంటు సభ్యుడు (లోక్‌సభ సభ్యుడు) (ఎంపి)గా ఉన్నారు. వారణాశి. ఆయన భారతీయ జనతా పార్టీ (బిజెపి), రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సభ్యుడు, ఇది కుడి-వింగ్ హిందుత్వ పారామిలిటరీ స్వచ్ఛంద సంస్థ. ఆయన భారత జాతీయ కాంగ్రెస్ వెలుపల ఎక్కువ కాలం పనిచేసిన



ప్రధానమంత్రి.

**అని ఆయన అన్నారు. అలాగే**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో సుపరిపాలన అందిస్తున్నారని బిజెపి పార్టీ మండల కన్వీనర్ పేర్కొన్నారు. పుల్ల ల చెరువు బిజెపి మండల పార్టీ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ మోడీ బొంబాయి రాష్ట్రం (ప్రస్తుత గుజరాత్) లోని వాదునగరు లో పుట్టి పెరిగాడు, అక్కడే తన మాధ్యమిక విద్యను పూర్తి చేశాడు. ఎనిమిదేళ్ల వయసులో ఆయన ఆర్ఎస్ఎస్‌కు పరిచయం అయ్యారు, 1971లో గుజరాత్‌లో పూర్తికాల కార్యకర్తగా పనిచేశారు. ఆర్ఎస్ఎస్ 1985లో ఆయనను బిజెపికి నియమించింది, 1998లో ఆయన పార్టీ సోపానక్రమంలో ఉన్నత స్థాయికి ఎదిగి 1998లో ప్రధాన కార్యదర్శి అయ్యారు. %ఐఎరి% 2001లో మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు మరియు త్వరలోనే శాసనసభకు ఎన్నికయ్యారు. అలాగే నరేంద్ర మోదీ పాలనలో భారత్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. దేశ భద్రత, ప్రజల సంక్షేమం ఆయన ప్రధాన ధ్యేయం. పేదల కోసం అమలు చేసిన పథకాలతో లక్షలాది కుటుంబాలు లాభపడ్డాయి అని అన్నారు. తనకూ మోదీ స్ఫూర్తే రాజకీయాల్లోకి రావడానికి ప్రేరణగా మారిందని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్ల ల చెరువు బిజెపి మండల పార్టీ కన్వీనర్. యు.పద్మ మల్లికార్జునరావు పుల్లలచెరువు బిజెపి మండల పార్టీ పట్టణ అధ్యక్షులు. కృష్ణ మండల ఎస్సీ సెల్ మోర్చావిభాగములో చిరదల పేరయ్య. వెంకటేశ్వర్లు. సుబ్బారావు బిజెపి నాయకులు తదితరులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పాఠశాలలకు అర్బన్ ఎంఈఓ పోస్టులు కేటాయించండి...ఎస్టీయూ





**సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలల పర్యవేక్షణకు అర్బన్ ఎంఈఓ పోస్టులను కేటాయించాలని ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు సి.నాగరాజు,ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు.బుధవారం మున్సిపాలిటీ పరిధిలో మునిసిపల్ ఉన్నత పాఠశాల,నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ పాఠశాల తదితర పాఠశాలలలో ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలలో అర్బన్ ఎంఈఓ పోస్టులను ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా చాలా పాఠశాలలు ఉన్నతపాఠశాలలుగా ఉన్నతీకరించబడ్డాయని,విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా పెరిగిన నేపథ్యంలో పాఠశాలల పర్యవేక్షణకు ప్రత్యేకంగా అర్బన్ ఎంఈఓ పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే సాధారణ బదిలీలలో భాగంగా చాలా పాఠశాలలలో రిలీవర్ లేక ఉపాధ్యాయులు పాత పాఠశాలల్లోనే కొనసాగుతున్న సందర్భంలో చాలా పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంటూ పిల్లలకు బోధన కుంటుపడుతున్నదని, డీఎస్సీ అనంతరం రిలీవర్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని రిలీవ్ చేసి బదిలీ అయిన పాఠశాలకు పంపాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలకు పని సర్దుబాటులో భాగంగా ఉపాధ్యాయులను కేటాయించడం లేదా ప్రత్యామ్నాయంగా ఆకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను ప్రకటించాలని, పిఆర్సి కమిషన్ నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని, దీర్ఘకాలిక బకాయిలను విడతలవారీగా ప్రకటించేందుకు కార్యాచరణ ప్రణాళిక విడుదల చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రమేష్ నాయుడు,రవి,భీమరాజు,లోక్య నాయక్,భీమరాజు,ప్రహ్లాద,గంగా నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# తల్లికి వందనం,ఆమె అమృత తుల్యం

కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** స్త్రీ కి ప్రసూతి పునర్జన్మతో సమానం.ఆ మాతృత్వపు అనుభవాలు ఒక్కొక్క నేల ఒక విధంగా ఉంటాయి.అందుకే భారతీయ సంస్కృతి మాతృ దేవో భావ అని ఉటంకించిం ది.బ్రహ్మ సృష్టిస్తే పునర్జన్మని చ్చేది స్త్రీ.చర చర సృష్టి లో అమ్మతనం లోని దశలను తెలుసుకుందాం. తల్లికి వదనం తల్లి అనుభవాల్ని వ్యక్తపరచే లా ఉంటాయి. అవిమొదటి మాసం. జీవకణమందు జ్యోతిర్దీపమై,కొత్త ప్రాణం పులకరించెను. రెండో మాసం తల్లి గర్భమందు తారకై, అవయవములు రూపు దాల్చెను.మూడో మాసం పొలికే గుండె ధ్వనియై, తల్లి చెవులు ఆనందించెను. నాల్గవ మాసం చిన్న చెయ్యు లు, కాళ్ల పొంగులుతో,కలల కొలిమిలో రూపమయ్యెను. ఐదో మాసం,తల్లి గుండెలో తడిమినట్టై,బిడ్డ కదలికలు మొదలయ్యెను.ఆరవమాసం పెరుగెను శరీర మమతలతో, ప్రకృతిఅమృతం పోసెను లోపల.ఏడో మాసంవార ధి దాటి వెలుగురాక,తల్లి హృద యం మధురమై పొంగె. ఎనిమిదో మాసం ప్రతీ శ్వాసలో పులకింతలై, బిడ్డ శరీరము నిండె శక్తితో. తొమ్మిదో మాసం సంతోష కన్నీరు నిండినదై, జన్మనందించే తల్లి మహిమ. భావంగర్భధారణ తొమ్మిది నెలలలో తల్లి అనుభవించే దశలను వర్ణిస్తాయి. జీవకణం నుండి జన్మ వరకు అది ఒక అద్భుత యాత్ర.

# సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహమే...




**ఆలేరు సెప్టెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** 1948 సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని జిల్లా అధ్యక్షులు జన్నె మల్లేష్ అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ ఎన్డీఆర్ కార్యాలయంలో తెలంగాణ విద్రోహ దినాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి కొత్తపేట చంద్రయ్య అధ్యక్షత వహించగా మల్లేష్ మాట్లాడుతూ నిజాం రాజులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పోరాటం చేసి నాలుగు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి, దున్నే వానికే భూమి నినాదంతో పది లక్షల ఎకరాల భూములను పేదలకు కమ్యూనిస్టుల నాయకత్వాన పంచిపెట్టిన ఘనత ఉందని అన్నారు. నిజామును ఓడించి హైదరాబాద్ సంస్థానాన్ని స్వాధీనం చేసుకునే క్రమంలో కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ, పటేల్ సైన్యం కుమ్మక్కై తెలంగాణలో ఉన్న ఉద్యమకారులను, ప్రజలను నీచంగా హత్య చేశారని ఆరోపించారు. ప్రజలను హత్య చేసిన దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన దినమని, బిజెపి ప్రభుత్వం హిందూ, ముస్లిం మతాల గొడవ అని, చరిత్రను వక్రీకరిస్తూ విమోచన దినాలు జరపటం సిగ్గుచేటని అన్నారు. 1948 సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విగ్రహ దినమేనని స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు చేస్తున్న కుట్రలను తిట్టుకొట్టాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య, జిల్లా కార్యదర్శి వస్పరి బాల మల్లేష్, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కోల అనిత, నాయకులు పి రవి, వరలక్ష్మి, టి శ్రావణ్, పి సాయిలు, ఈ బాలయ్య, పి సునీల్, తదితరులు పాల్గొన్నారు....

# జాతీయ పథక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో లిజాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజాపోరాటం నాడు రాచరిక పాలనకు చరమగీతం పాడింది అన్నారు. భారతదేశంలో అంతర్భాగమై తెలంగాణ స్వేచ్ఛా స్వాతంత్ర్యం పొందింది.. రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,శాసన మండలి సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూరియా లొల్లి రాష్ట్ర ప్రభుత్వం మీదకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం

అసలే అప్పులు... ఆపై రైతులతో ఆందోళనలు చేయిస్తున్న కేంద్రం... ఇదేం తీరు నాయనా...?







**రంగారెడ్డి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ జిల్లాలలో యూరియా కోసం అన్నదాతలు రాత్రింబవాళ్లు పడిగాపులు కాస్తున్న విషయం విధితమే, కానీ కేంద్ర ప్రభుత్వం చేసే పనిని రాష్ట్ర ప్రభుత్వంపై వేయడంతో నేను భారంగా మారింది, గత తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయల అప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడవేసి జారుకున్న విషయం తెలిసిందే. అన్నీ తెలిసిన కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పైకి రైతులను ఉష గోల్పడంతో రైతన్నలకు తెలియక రాష్ట్ర ప్రభుత్వం యూరియా ఆపివేసిందని భావిస్తున్నారు, ఇలాంటి దుష్ప్రభావాలు కేంద్ర ప్రభుత్వం విడనాడి అన్నం పెట్టే అన్నదాతలకు సకాలంలో యూరియా పంపిణీ చేయాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు,

**మంత్రి కిషన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు...**

యూరియా కోసం రైతులు అల్లాడుతున్న మంత్రి కిషన్ రెడ్డి ముక్కు మీద వేలేసుకుంటున్నారు. కేంద్ర మంత్రిగా ఉండి కనీసం తెలంగాణ ప్రజల సమస్యలను నీటి వరకు తీర్చాడు అన్న దాఖలాలే కనిపించడం లేదు. ఇలాంటి సందర్భాలలో రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం తప్పించుకొని తిరుగుతున్న బిజెపి ఎంపీలు చూసి చూడనట్లు వ్యవహరించడం సమంజసం కాదని సర్వత్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తో పాటు బిజెపి ఎంపీలు స్పందించి రైతులకు యూరియా సరఫరా చేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు

# జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశానుసారం..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ మరియు బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె వ ు ు జీ బ ో దీ ్ద ్ ఆదేశానుసారం బుధవారం ఉదయం 10 గంటలకు కామారెడ్డి నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. జాతీయ జెండా ఆవిష్కరణ ను బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జాతీయ జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి.శ్రీధర్, ఇన్స్పెక్టర్ లు రామన్, జార్జ్, శ్రీనివాస్,ఆర్.ఐ లు సంతోష్ కుమార్, నవీన్, క్రిష్ణ, ఎస్.ఐ లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన రాష్ట్ర అధ్యక్షుడు, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ జన్మదిన శుభాకాంక్షల్లో జనసేన కార్యకర్త



**రంపచోడవరం నియోజకవర్గం,సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గానికి చెందిన దేవీపట్నం మండలంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ పుట్టినరోజును పురస్కరించుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన దుర్గేష్ తన రాజకీయ ప్రయాణంలో ప్రజాసేవను ముఖ్య ధ్యేయంగా పెట్టుకొని, పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు శారపు వెంకటరాయుడు మాట్లాడుతూ, "మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి కృషి చేస్తూ, ప్రజా నమ్మకాన్ని గెలుచుకుంటున్నారు. ఆయన ఆరోగ్యంగా, సంతోషంగా మరెన్నో పుట్టినరోజులను జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాం" అని తెలిపారు. అలాగే ఆయన నాయకత్వంలో రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపు లభిస్తుందని, పార్టీ బలపడుతూ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దళిత రణభేరి సభ కరపత్రావిష్కరణ.

దళిత రణభేరి విజయవంతం చేయండి.



**ఆలమూరు,సెప్టెంబర్ 17(అఖండ భూమి న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈనెల 24వ తేదీన విజయవాడలో ధర్నా చౌక్ వద్ద దళిత రణభేరి పేరుతో ధర్నా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి కొత్తపేట నియోజకవర్గం, ఆలమూరు మండలం, బడుగువానిలంక లో బీఎస్పీ కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఆనాడు వైసీపీ, ఈనాడు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితులపై అనేక చోట్ల పలుమార్లు దాడులు చేయడం జరుగుతుందని దళితుల పక్షాన నిలబడి పోరాడే ఒకే ఒక పార్టీ బహుజన సమాజ్ పార్టీ కావున ఈనెల 24వ తేదీన జరగబోయే దళిత రణభేరి కి రాష్ట్రంలో ఉన్న బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు అంబేద్కర్ వాదులు దళిత సంఘాల నాయకులు అందరూ హాజరు కావాలని దళితుల పక్షాన నిలబడి పోరాడాలని తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి దళిత సంఘాల నాయకులు పల్లి కీర్తి,శ్రీను,రమేష్,జగదీష్, వీర్రాజు,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## కాపు ఉద్యమ నేత,మాజీ మంత్రి ముద్రగడ ను పరామర్శించిన డాక్టర్ చల్లా.



**ఆలమూరు,సెప్టెంబర్ 17(అఖండ భూమి న్యూస్):** ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న కాపు ఉద్యమ నేత,మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ను కిర్లంపూడిలో వారి స్వగృహంలో పరామర్శించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతు ముద్రగడ వారు త్వరగా జనాల్లో తిరగాలని,రాజకీయంగా ప్రముఖ పాత్ర పోషించాలని ఆశిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డు ఎస్పీ పి.సోమశేఖర్,చల్లా సుధీర్ కుమార్,గొర్రిపూడి పెదకాపు,ఎలుగుబంటి బూరయ్య,సామంతుల నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలి

పి పి పి విధానాన్ని రద్దు చేయాలి

ప్రభుత్వ మెడికల్ వైద్య కళాశాలను ప్రైవేటుకరణ ఆపాలి DSF,PDSO డిమాండ్

ఈ కార్యక్రమం ఉద్దేశించి పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ....



**సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ వైద్య కళాశాలలను ప్రజలకు సరైన వైద్యం విద్యార్థులకు సరైన విద్య అందుతుందనే ఉద్దేశంతో గత వైఎస్ఆర్సిపి అయంలో లో రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఈ కూటమి ప్రభుత్వం విద్యార్థులుకు, ప్రజలకు అన్యాయం చేస్తూ పి పి పి పద్ధతిలో కొనసాగిస్తామని క్యాబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రజలు విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని 2020 సంవత్సరంలో ఆదోనిలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మించడానికి అప్పటి వైద్య శాఖ మంత్రి అల్లా నాని పలుచోట్ల స్థల పరిశీలన చేసి చివరికి అరెకల్ గ్రామం వద్ద మెడికల్ కాలేజ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు %చీఎ% 167 పక్కన 48.44 ఎకరాల స్థలంలో 475 కోట్ల ప్రతిపాదనతో 40 పడకలతో ఆసుపత్రి, 100 సీట్లతో మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ మరియు హాస్టల్ కొరకు 2021 లో వర్చువల్ పద్ధతి నిర్వహించడం జరిగింది. దీనిని ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య మెడికల్ కళాశాలను కొనసాగించాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ డివిజన్ కార్యదర్శి శివ పట్టణ కార్యదర్శి రాజేష్ డి ఎస్ ఎఫ్ ముఖ్య నాయకులు వినోద్ నరసింహులు ఇస్మాయిల్ రామకృష్ణ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## దేశ ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన

నాతవరం మండలం బిజెపి మండల అధ్యక్షులు సబి కుమారస్వామి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకల బుధవారం నాతవరం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాతవరం మండల అధ్యక్షులు సబి కుమారస్వామి ఆధ్వర్యంలో నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని అక్టోబర్ రెండవ తేదీ వరకు సేవా కార్యక్రమంలో మండలంలో చేపడతామని వివిధ గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వేమల సూర్యనారాయణమూర్తి అనే సూరిబాబు వానపల్లి భవాని ఋషి వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ వద్దు ప్రయాణం ముద్దు,సీఐ విద్యాసాగర్.



**ఆలమూరు,సెప్టెంబర్ 17(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా వారి ఆదేశాలతో కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్ ఉత్తర్వులు ప్రకారం రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ ఆలమూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితో ఆలమూరు మండలం జొన్నాడ సెంటర్ దగ్గర్లో కపిలేశ్వరపురం రోడ్డు లో ఏటిగట్టు వద్ద వాహనాలు తనిఖీ చేసి హెల్మెట్లు,రికార్డులు లేని 25 వాహనాలకు సుమారు పదివేల రూపాయలు జరిమానా విధించి అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.

# ప్రధానమంత్రి మోదీ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలతో ముందంజలో కంబాల శ్రీనివాసరావు






**గోకవరం, సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా గోకవరం, కోరుకొండ ప్రాంతాల్లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బూరుగుపూడి గ్రామంలోని శ్రీనివాసం %-% శ్రీ ప్రేమ బాల మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లోని ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రానికి చెందిన మహిళలకు కంబాల శ్రీనివాసరావు 40 వేల రూపాయల విలువ చేసే ఐదు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితోనే ప్రజలకు సేవ చేయాలని సంకల్పించాను. రామసేన సంస్థ ద్వారా రంపచోడవరం, రాజానగరం, జగ్గంపేట నియోజకవర్గాల్లో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం" అని పేర్కొన్నారు.

### పేదలకు దుప్పట్లు పంపిణీ

గోకవరం గ్రామంలోని తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వృద్ధులు, పేదలకు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు.

### పెంటపల్లి గణపతి నవరాత్రి మహోత్సవాలు

గోకవరం మండలం పెంటపల్లి గ్రామంలో జరుగుతున్న 12వ గణపతి నవరాత్రి మహోత్సవాల లక్కీ డ్రా కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

లక్కీ డ్రాలో గెలిచిన వారికి బహుమతులు అందజేసిన ఆయన, అనంతరం అన్నసమారాధనలో పాల్గొని అన్నప్రసాదాలను భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మహోత్సవాల నిర్వహణ కోసం ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు.

### ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న వారు

రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్నదొర, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, కాకర దుర్గారావు, నందూరి దుర్గారావు, మందపాటి సతీష్, తుమ్మల బుజ్జి, మురళి తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా ప్రధానమంత్రి మోదీ పుట్టినరోజు వేడుకలను కంబాల శ్రీనివాసరావు సేవా కార్యక్రమాలు, విరాళాలతో మరింత విశిష్టంగా మార్చారు.

# ఏజెన్సీ పాఠశాలల్లో నాన్ ట్రైబల్ టీచర్ల నియామకానికి తీవ్ర హెచ్చరిక ఆదివాసి సంక్షేమ పరిషత్ అల్టిమేటం



**రంపచోడవరం, సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా 2025 మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన నాన్ ట్రైబల్ ఉపాధ్యాయులను ఏజెన్సీ ప్రాంత పాఠశాలల్లో నియమిస్తే గట్టి ప్రతిఘటన తప్పదని ఆదివాసి సంక్షేమ పరిషత్ స్పష్టమైన అల్టిమేటం జారీ చేసింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. "ఏజెన్సీ ప్రాంతాలు భారత రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూల్ కింద ప్రత్యేక స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రాంతాలు. ఇక్కడ విద్య, ఉపాధి, రాజకీయ, ఆర్థిక రంగాలలో లభించే అవకాశాలు ఆదివాసుల హక్కులు. ఇవి ఎట్టి పరిస్థితుల్లోనూ దోపిడీకి గురి కావు," అని ఆయన అన్నారు. జీవో నంబర్ 3ను సుప్రీంకోర్టు రద్దు చేసిన సందర్భంలో ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు సమర్థవంతంగా స్పందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత, "ఆదివాసులకే 100% ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం" అని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా, ఏజెన్సీ ఖాళీలను మెగా డీఎస్సీ కింద నాన్ ట్రైబల్ అభ్యర్థులతో భర్తీ చేయాలని చూసే చర్యను ఆయన "క్రూరమైనది"గా అభివర్ణించారు. "ఇది తడి గుడ్డతో గొంతు కోయటమే. ఇది కేవలం అన్యాయం కాదు, ఆదివాసులపై జరిగిన అత్యంత దారుణమైన దాడి. స్వయం ప్రతిపత్తి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చట్టాలను గౌరవించకుండా ప్రభుత్వం వ్యవహరించడం రాజ్యాంగానికి వ్యతిరేకం," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ గిరిజన యేతరులకు ఉపాధ్యాయ నియామకాలు కల్పించాలనే ఆలోచన దురుద్దేశపూరితమని ఆయన హెచ్చరించారు. "రాజ్యాంగం సుప్రీమ్, సుప్రీంకోర్టు కాదు. ఆదివాసుల హక్కులను దోచుకోవాలని ప్రయత్నించే ఏ ప్రభుత్వం అయినా చరిత్రలో నిలవదు," అని ఆయన అన్నారు. "ఆదివాసుల సంఖ్య రాష్ట్రంలో తక్కువే అయినా, వారి శక్తి ఏంటో చరిత్ర చెబుతుంది. నాగరికతను నేర్పింది ఆదివాసి, స్వాతంత్ర సమరయోధుడు కూడా ఆదివాసే. ఆదివాసులను పిల్లలుగా చూసి తక్కువ అంచనా వేస్తే, పులులుగా లేచి పోరాడతారు," అంటూ ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం అణిచివేత విధానాలను కొనసాగిస్తే తిరుగుబాట్లు తప్పవని ఆయన హెచ్చరించారు. "ఎస్సీల వర్గీకరణ కోసం డీఎస్సీని వాయిదా వేసిన ప్రభుత్వం, ఆదివాసులకు ఇచ్చిన హామీ కోసం ఎందుకు అదే చేయలేదని?" అని ఆయన ముఖ్యమంత్రిని నిలదీశారు. "2025 డీఎస్సీలో అర్హత సాధించిన ఒక్క నాన్ ట్రైబల్ ఉపాధ్యాయుడిని కూడా ఏజెన్సీ ప్రాంతానికి పంపిస్తే, ఇది కేవలం హెచ్చరిక కాదు %-% చేసి చూపించే పోరాటమే జరుగుతుంది," అని ఆయన గట్టి హెచ్చరిక జారీ చేశారు. అలాగే గిరిజనేతర ఉపాధ్యాయులు కూడా ఆదివాసి చట్టాలను గౌరవించాలని కోరారు.




"ఇక ఆదివాసి నిరుద్యోగ యువత తిరుగుబాటుకు సిద్ధం కావాలి. ఈ పోరు తప్పనిసరి. తెగలకు, పార్టీలకు అతీతంగా ఐక్యమై 'నాన్ ట్రైబల్ టీచర్స్ గో బ్యాక్' ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి," అని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసి యువత, మేధావులు అప్రమత్తంగా లేకపోతే, ఉపాధ్యాయ ఉద్యోగాలే కాదు, భవిష్యత్తులో అన్ని విభాగాల్లోనూ ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. "మనం మేల్కొనకపోతే ఆదివాసుల అభివృద్ధి మరోసారి తిరోగమనంలోకి వెళ్తుంది," అంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# నల్ల బర్లీ పొగాకు సాగు చేస్తే చట్టపరమైన చర్యలు



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు మండలంలోని గంజివారిపల్లి వెంకటాద్రిపాలెం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, గ్రామాలలో సాగుచేసిన పంటల వివరాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా కంది, మొక్కజొన్న పొగాకు సాగు చేస్తున్నట్లుగా రైతులు తెలిపారు. సాగు చేస్తున్న పంటలకు సరిపడా యూరియా నిల్వలు అన్ని రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.గ్రామంలో పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. కౌలు రైతులు సంబంధిత రెవెన్యూ శాఖ ద్వారా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొంది ఈ పంట నమోదు చేయించుకోవచ్చు.కంపెనీల ద్వారా మొక్కజొన్న పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఎవరైనా నల్ల బర్లీ పొగాకు సాగు చేసినా లేదా ప్రోత్సహించినా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో మొక్కజొన్న పంటపరిశీలన చేశారు. మొక్కజొన్న పంటలో పేను బంక ఆశించినట్లుగా గమనించడం జరిగింది. ఈ పేను బంక సాధారణంగా పొడి వాతావరణం లేదా బెట్ట వాతావరణం లో ఉధృతి ఎక్కువగా ఉంటుంది. వీటి నివారణకు డైమెథొయిట్ 2.0 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటితో కలిపి పైరు మొత్తం తడిచేలాగా పిచికారి చేయాలి. దీంతోపాటుగా శనగ పచ్చ పురుగు ఆశించినట్లుగా గమనించడం అయినది. మొక్కజొన్న కండె దశలో ఉన్నందున ఈ పురుగు కండె లోపలికి ప్రవేశించి గింజలను తిని నష్టపరుస్తుంది. దీని నివారణకు వేప నూనె 5 మిల్లీలీటర్లు లేదా స్పైనోసాడ్ 0.5 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి. దీనితోపాటుగా పీచు వచ్చు సమయంలో ఎకరానికి నాలుగు లింగాకర్షణ బుట్టలను పొలంలో అక్కడక్కడ అమర్చాలి.అనంతరం పొగాకు నారు మడిని సందర్శించడం జరిగింది. నారుమడి యజమానితో రైతులందరికీ కూడా తప్పనిసరిగా ఒప్పంద పత్రాలు అందజేయాలని తెలియజేశారు. మండలంలో రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలని సూచించారు.ప్రత్యామ్నాయం గా మొక్క జొన్న మరియు మినుము పంట సాగు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## చింతపల్లి జడ్పిటిసి ని పరామర్శించిన వైసీపీ నాయకులు

జడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎంపీ జి మాధవి, మాజీ ఎమ్మెల్యే కే భాగ్యలక్ష్మి



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్యను ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, అరకు మాజీ ఎంపీ జి మాధవి, పాడేరు మాజీ ఎమ్మెల్యే కే భాగ్యలక్ష్మి సోమవారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య స్వగ్రామమైన మమత పంచాయతీ గంగవరంలో స్వగృహంలో పరామర్శించి త్వరగా కోలుకొని యధావిధిగా పార్టీ కార్యక్రమాల్లోనూ ప్రభుత్వ కార్యక్రమాలను పాల్గొవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షురాలు గాడి నాగమణి మాజీ జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణి కొయ్యూరు మండల ఎంపీపీ బడుగు రమేష్ మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు, జడ్పిటిసి వార నూకరాజు, చింతపల్లి ఎంపీపీ అనూష దేవి, కొయ్యూరు వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు మండల సర్పంచుల ఫారం అధ్యక్షుడు రేగటి ముసలి నాయుడు, మండల వైసీపీ పార్టీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ సర్పంచులు వైసిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## క్షతగాత్రుడైన కళాకారుడికి ఆంధ్ర కేరళ యూనియన్ రూ.30 వేలు ఆర్థిక సాయం.




**ఆలమూరు,సెప్టెంబర్ 17(అఖండ భూమి న్యూస్):** కేరళ డ్రమ్స్ ఈవెంట్ కి వెళ్లి వస్తున్న కళాకారులకు ఆక్సిడెంట్ అయింది.అందులో క్షతగాత్రులయిన వారికి ఆంధ్ర కేరళ యూనియన్ తరపున సుమారు 30 వేల రుపాయలు ఆర్థికసాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేరళ యూనియన్ అధ్యక్షులు చొప్పెల్ల నందపునీడి గోవిందరాజు, అయినవిల్లి కోటి,చింతనలంక ధనరాజ్,వానపల్లి దొరబాబు, మందపల్లి సుబ్బు,విలస శ్రీను, ముక్తేశ్వరం వీరబాబు, ముక్తేశ్వరం గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# మార్మ్మాల గ్రామం నుంచి ఉస్మానియా డాక్టరేట్ పొందిన రాజేందర్




**ప్రతినిధి ముఖిద్ బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ నుంచి ఇంత గొప్ప అవార్డు తీ బుధవారం నాడు ఒక ప తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో చదువుకుని డాక్టరేట్ పట్టా పొందిన మాలవత్ రాజేందర్ కు %శ్రీ%।అభినందనలు తెలిపారు

**పిప్రి వాసికి ఉస్మానియా డాక్టరేట్ పట్టా :** నిజామాబాదు జిల్లా, భీంగల్ మండలం, పిప్రి (జాగీర్ )గ్రామపంచాయతీ పరిధిలోని మహాలక్ష్మి తండా కు చెందిన శ్రీ.మాలవత్. ధూమా నాయక్ - శ్రీమతి లింబాయి దంపతులకు నాల్గవ సంతానమైన శ్రీ మాలవత్ రాజేందర్ ప్రాథమిక విద్య హరిజన వాడ స్కూల్ భీంగల్,10 వ తరగతి అర్మూర్ ప్రజ్ఞ స్కూల్ యందు 2004 లో 523 మార్కులు సాధించి, ఉత్తమ ప్రతిభ కనబర్చాడు., 2010 లో పీజీ ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రవేశ పరీక్ష లో ఉత్తమ ర్యాంకు సాధించి వృక్ష- జీవరసాయన శాస్త్రంలో ప్రవేశం పొంది, 2012 లో ఆటవీ శాఖ అధికారి గా నిజామాబాదు జిల్లా యందు నియామకం అయ్యారు. 2018 %ూష్ట్ర.ణ%. ప్రవేశ పరీక్ష లో ప్రథమ ర్యాంకు సాధించి ప్రొఫెసర్. కరుణ రూపుల పర్యవేక్షణ లో ఉస్మానియా విశ్వావిద్యాలయం యందు ఫైటో కెమికల్ స్క్రీనింగ్ అండ్ ఆంటీ మైక్రో బియల్ యాక్టివిటీ మధుకా లొంగిఫోలియా(ఇప్ప), వాండ టెస్సేలాట (గ్రే అర్చిడ్ ). అనే అంశం పైన నిజామాబాదు జిల్లాలో మంచిప్ప రిజర్వ్ ఫారెస్ట్ యందలి ఔషద మొక్కలు, మరియు ఆధునిక ఔషద తయారీ లో వాటి




ప్రాముఖ్యత పై పలు అంతర్జాతీయ పేపర్స్ ప్రచురితం చేసారు. ముఖ్యంగా వాండ ఎపిఫైట్ ఏరియాల్ ప్లాంట్ (ఇ మొక్కకు నీరు గాని, మట్టి గాని అవసరం లేదు )గాలి లో వుండే తేమను, అథితేయి మొక్క నుండి ఆధారాన్ని మాత్రమే కోరుకుంటూ, ఎలాంటి హాని చేయకుండా కిరాణజన్య సంయోగ క్రియ చేకూకుంటుంది. ఇ మొక్క మధుమేహం, క్యాన్సర్, హైపర్ టెన్షన్,రూమటిసం,వంటి రోగాలకు ఎంతో గాను ఉపయోగ పడుతుంది.,భవిష్యత్తు లో ఇంకా విశృ త పరిశోదనలు చేయనున్నట్లు తెలిపారు.ఈయన ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సధస్సులు లలో పాల్గొన్నారు. ఔషద మొక్కల పరిశోదన పై భవిష్యత్తు లో అటవీ విశ్వ విద్యాలయం ములుగు - సిద్దిపేట లో విస్తృత పరిశోదనలు.. చేయనునట్లు తెలిపారు.. ఇందుకు జిల్లా అటవీ శాఖ అధికారి నిజామాబాద్ గారు, ఉన్నత అధికారులు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం

**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో బుధవారం నాడు బాల్కొండ శాసనసభ్యుడు మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు బస్తా యూరియా ఇప్పించలేని ఎంపీలు ఎందుకు ? ... మళ్ళీ చెప్పులు, పాస్ బుక్ లు లైన్ లో పెట్టే దౌర్భాగ్యం వచ్చింది ... కేసీఆర్ ముందుచూపుతో పదేళ్లలో యూరియా కొరత రాలేదు ... అరవింద్ కు పలుకుబడి ఉంటే మోదీ దగ్గరికి వెళ్ళి యూరియా తీసుకురా ... బడే భాయ్ కి కోపం వస్తుందనా... చోటే భాయ్ లోపలికి వెళ్తాడనా తెలంగాణ రాష్ట్రం నుంచి 8 మందిని ఎంపీలు ఉండి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు గడిచిన 10 సంవత్సరాల్లో రాష్ట్ర రైతాంగానికి ఏ కష్టం లేకుండా బి ఆర్ ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రైతులకు అన్ని విధాల ఆదుకుందని ప్రశాంత్ రెడ్డి చెప్పారు రాష్ట్రంలో యూరియా కొరత రోజురోజుకు తీవ్రతరం అవుతుంది. నెలరోజుల్ నుంచి బిఆర్ఎస్ నుంచి అన్ని వేదికల మీద ప్రభుత్వాని హెచ్చరిస్తున్నాం. రేవంత్ రెడ్డిని తిడుతున్నారు. శాపనార్థాలు పెడుతున్నారు. అయినా కళ్ళు కనిపిస్తలేదా ? అన్నం లేకుండా, నిద్రాహారాలు లేక గంటల తరబడి రైతులు యూరియా కోసం పడిగాపులు పడుతున్నారు. చెప్పులు లైన్లో , పాస్ బుక్ లు లైన్ లో పెట్టే పరిస్థితి మళ్ళీ వచ్చింది. రైతాంగం ఇబ్బంది పాలవుతున్నప్పటికీ చీమ కుట్టినట్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నిజామాబాద్, బాల్కొండ నియోజకవర్గం లో అన్ని గ్రామాల్లో యూరియా కోసం రైతులు కష్టాలు పడుతున్నారు. తండాల్లో నుంచి వచ్చి యూరియా తీసుకుపోవడానికి ఇబ్బందులు పడుతుంది ప్రభుత్వానికి కనబడడం లేదు. అట్లనే బాల్కొండ మండలంలో 100 సంచులు వచ్చాయి. 10 గ్రామాలకు ఎన్ని ఇస్తావు ? మెండోరా, వేల్పూరు మండలంలో 1 వెయ్యికి 90 సంచులు వచ్చాయి. ఎట్లా పంచుతారు ? మోర్తాడ్ మండలం డోన్ పాల్ గ్రామంలో పోలీసులను పెట్టీ టోకెన్లు పంపినీ చేశారు. ఎప్పుడైన ఇలా జరిగిందా ? తోర్తి గ్రామంలో కూడా ఇదే కష్టాలు ఉన్నాయి.ఢిల్లీకి మూటలు పంపడం తప్ప వేరే ధ్యాస లేదు. కమీషన్లు దండుకోవడం మీదనే దృష్టి పెట్టారు. ప్రజల, రైతులు కష్టాలు మాత్రం పట్టవు. ఎంత అవసరం వుండే ? ముందే లెక్కలు తీసి కేంద్రానికి పంపించాల్సి ఉంటుంది. అందుకు తగ్గట్టు కేంద్రం రాష్ట్రానికి యూరియా పంపించాలి. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేక రైతులకు అవస్థలు ఎదురవుతున్నాయి. అవసరం ఉన్న యూరియాను కేంద్రాన్ని అడగడం తెలివి లేక కష్టాలు ఉన్నాయి. యూరియా కొరతలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం. కాంగ్రెస్, బీజేపీ లకు 16 మంది ఎంపీలు ఉన్నారు. రైతులు ఇంత ఇబ్బంది పడితే ఎంపీలు ఏమి చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడని మీ పదవులు ఎందుకు ? కాంగ్రెస్, బీజేపీ చేయడం వల్ల రైతులు రోడ్డున పడ్డారు. రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే అరవింద్ ఎక్కడికి వెళ్లాడు ? పెద్ద మాటలు, అడ్డగోలుగా తిట్టే అరవింద్ యూరియా ఎందుకు తెప్పించడం లేదు. మోడీ దగ్గర చాలా విలువ, పలుకుబడి ఉందని చెప్పే నిజామాబాద్ ఎంపి అరవింద్ ఎందుకు మాట్లాడడం లేదు. బీజేపీ 8 మంది ఎంపీలు ఉన్నా ప్రయోజనం లేదు. వెంటనే మోదీ దగ్గరికి వెళ్ళి యూరియా తీసుకురావాలి. కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడు ఇలా చూడలేదు. కేసీఆర్ దూర దృష్టి రైతులకు స్వర్ణ యుగంగా విలసిల్లింది. కేసీఆర్ ముందుగానే లెక్కలు వేసి కేంద్రానికి మంత్రుల బృందాన్ని పంపి యూరియా తెప్పించే వారు. రైతులు యూరియా కోసం ఇంత గోస పడుతుంటే ఎంపీలు గాడిద పల్లు తోముతున్నారా ? యుద్ధం వల్ల యూరియా అందడం లేదని ఒక ఎంపీ మాట్లాడుతున్నాడు. పనికి మాలిన యుద్ధం వలన యూరియా కొరత వచ్చిందని సిగ్గులేని మాటలు మాట్లాడుతున్నారు. ముందుచూపు లేక యూరియా కొరత. మోడీ దగ్గరికి వెళ్ళి యూరియా తీసుకురావాలి. రైతులు తిరగబడితే ఎంపీలు రాజీనామా చేయాల్సి వస్తుంది. యూరియా బస్తా ఇప్పించలేని అసమర్థ పాలకులు. మోడిని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ఎంపీలకు ఎందుకు లేదు. బడే భాయ్ కు కోపం వస్తుందా ? చోటే భాయ్ కి



ఇబ్బంది కలుగుతదనా ? రైతుల బాధలు తీర్చలేనప్పుడు ఎందుకు ఆ ఎంపీ పదవులు ? రేవంత్ రెడ్డి బెయిల్ కాన్సిల్ అయి మళ్ళీ లోపలికి వెళ్తాడనా ? కాంగ్రెస్ ఎంపీలు యూరియా కోసం కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడంలేదు ? ప్రజలకు మేలు చేయని మీ ఎంపీ పదవులు ఎందుకు ? రాజీనామాలు చేయండి. మోడీ దగ్గర పలుకుబడి ఉంటే అరవింద్ ఢిల్లీకి వెళ్లి నిజామాబాద్ కు సరిపడా యూరియా తీసుకురావాలి. నిజామాబాద్ జిల్లాకు 75 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అయితే 72 వేల యూరియా వచ్చిందని అధికారులు చెపుతున్నారు. మరి వచ్చిన యూరియా ఎటు వెళ్ళింది ? కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్ కు వెళ్ళిందా? రైతులు స్టాక్ పెట్టుకుంటున్నారు అని కాంగ్రెస్ నేతలు, అధికారులు అంటున్నారు. రైతు ఏమైనా యూరియా తింటాడా ? అబద్ధాల లెక్కలు చెప్పుతూ, యూరియా సరఫరా చేసే సత్తా లేక , యూరియా తెప్పించే తెలివిలేక కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు అవగాహన లేక రైతులు రోడ్డుపైన పడ్డారు. ఒక్కసారి కూడా రైతులకు కేసీఆర్ పాలనలో యూరియా కోసం లైన్ కట్టే దుస్థితి రాలేదు. రైతుకు యూరియా బస్తా ఇవ్వలేని అసమర్థ ఎంపీలు రాజీనామా చేయాలీ. పదవుల్లో ఉండడానికి అర్హత లేదు. అని ప్రశాంత్ రెడ్డి పత్రిక సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలు నాయకులు కార్యకర్తలు వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు

# బీసీ ఐక్యవేదిక రాష్ట్రఅధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్







**రంగారెడ్డి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తీన్మార్ మల్లన్న పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సమావేశానికి బీసీ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బుధవారం బంజారాహిల్స్ తాజ్ కృష్ణ హోటల్ బ్యాంకెట్హాల్లో తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు పలికారు, ఆవిర్భావ సభలో పాల్గొని తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్ బృందం సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. మొదటగా మేధావుల ఆశీర్వాదం తీసుకున్న తీన్మార్ మల్లన్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్స్ మేధావ బృందం బిజెపి పార్టీలో ఉన్న మేధావులు అనేకమంది ఉద్యమకారులు తమ తమ ప్రసంగంలో బీసీలకు జరుగుతున్న అన్యాయానికి ఏకరు పెట్టడం జరిగింది. స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా బీసీలకు బానిసలుగానే జెండాలు మోసేవారిగానే జై కొట్టే కార్యకర్తలు గాని ఉంచడం జరుగుతుందని అనేక మంది మేధావులు పేర్కొనడం జరిగింది. గ్రామస్థాయి నుండి సర్పంచ్ ఎమ్మెల్యే ఎంపీ స్థాయి వరకు కూడా అగ్రవర్ణాలే అధికారం అడ్డం పెట్టుకొని బీసీలకు ఏక మొత్తంగా అన్యాయం చేస్తూనే ఉన్నారు భూములు వాళ్ల దగ్గరే డబ్బులు వాళ్ళ దగ్గరే అన్ని విధాల విద్య ఉద్యోగం ఎక్కడ చూసినా వైద్యంలో కూడా పేదలు అన్యాలకు గురి కావడం జరుగుతుంది. లక్షల్లో కార్పొరేట్ ఆసుపత్రి ఖర్చులు భరించలేని స్థితిలో పిట్టల లాగా రాలిపోతున్నారు. అదేవిధంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని బహుజన సమాజం ఎదిరించాలని వాళ్లకు ఉన్న రిజర్వేషన్ ప్రకారం మనం వాళ్ళకు ఇస్తూనే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని అధికారమే ముఖ్యంగా పోరాటం చేద్దామని తెలంగాణ రాష్ట్రాన్ని హస్తగతం చేసుకొని అధికారం గెలిచి నిలిచి మనమే ముందుందామని మేధావులందరి పేర్కొనడం జరిగింది. బీసీలకు 56 శాతం ఉన్నను అన్ని అన్యాయం జరుగుతుందని సహించలేని తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ పెట్టడం సమంజసమే అని తీన్మార్ మల్లన్న పెట్టే రాజ్యాధికారం పార్టీకి అందరూ మద్దతు పలకడం చప్పట్ల ద్వారా జై కొట్టడం విశేషం. తీన్మార్ మల్లన్న పార్టీ ఆవిర్భావ సభలో పాల్గొని జెండా ఆవిష్కరణ లోగోను ఆవిష్కరించడమే కాకుండా ఉద్యమ నాయకుడు బిసి ఆధ్యుడు నారగోని గౌడ్ ద్వారా ఈ పార్టీ యొక్క సిద్ధాంతాన్ని సభను ఉద్దేశించి చెప్పడం జరిగింది తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ మొదటగా తన తండ్రి పాదాలకు నమస్కరిస్తూ అదేవిధంగా వేదికనలంకరించిన మేధావులు పెద్దలు అందరికీ పాదాభివందనం చేస్తూ పార్టీని ఆవిర్భవించినట్టు ప్రకటించడం జరిగింది. మేధావులు పెద్దలు పత్రికా విలేకరులు దాదాపుగా హైదరాబాద్ చుట్టూ ఉన్న అన్ని జిల్లాల నుండి కార్యకర్తలు అభిమానులు బీసీ నాయకులు సంఘాలు కుల సంఘాలు అందరూ పాల్గొనడం జరిగింది. 33 జిల్లాలు ప్రతి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న తీన్మార్ మల్లన్న జేఏసీ యొక్క కన్వీనర్లు కార్యవర్గాలు పాల్గొని ఆవిర్భావ సభను విజయవంతం చేయడం జరిగింది. తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భవించిన తర్వాత సుధీర్ఘంగా ప్రసంగించడం జరిగింది. బీసీల కోసం నేనున్నానని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అందరిని కలుపుకొని తెలంగాణ పేద ప్రజలకు అందరికీ న్యాయం జరిగే విధంగా కృషిచేసి పోరాటం చేస్తానని ప్రమాణం చేయడం జరిగింది. తీన్మార్ మల్లన్న కార్యవర్గాన్ని ప్రకటిస్తూ తీన్మార్ మల్లన్న అధ్యక్షుడిగాను ఉపాధ్యక్షులను వట్టి జానయ్య ప్రధాన కార్యదర్శి ప్రకటించడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఆవిర్భావం ప్రకటన జరిగిన కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్, వికారాబాద్ అధ్యక్షులు శంకర్ యాదవ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింగరావు జేఏసీ చైర్మన్ అడ్వకేట్ రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్, వికారాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్ యాదవ్, మండల అధ్యక్షులు యాదగిరి యాదవ్, తాండూర్ సాయిలు యాదవ్, కంకల్ రమేష్ , శ్రీనివాస్, అశోక్, మల్లేష్, కృష్ణ రాజు, తీన్మార్ మల్లన్న టీం సుదర్శన్ , విజయ్, లలితా రాణి, విజయలక్ష్మి, అనేకమంది అభిమానులు కార్యకర్తలు పెద్దలు పాల్గొని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావం సభను విజయవంతం చేశారు

# చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీ ప్రసిద్ధమైనది

# బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్.

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** చేతివృత్తులవారు విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని బుధవారం హైదరాబాద్ సంస్థానం నిజం క్రూరపాలన, రజాకార్ల అరాచకాల నుండి విముక్తి పొందింది ,తన జీవితాన్ని దేశ సేవకు, ప్రజాసేవకు అంకితం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం కావడం మనందరి అదృష్టంగా భావించాలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,నియోజకవర్గ ఇన్చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే -రవికుమార్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ సందర్భంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు నియోజవర్గంలో కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్, బంజారా బస్తీలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిని స్మరించుకుంటూ జెండావిష్కరించి సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు బయలుదేరడం జరిగింది ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ,నిజం కబంధహస్తాల నుండి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన దినోత్సవం గా జరుపుకుంటాము 1947 ఆగస్టు 15 నాడు భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ అప్పటి హైదరాబాద్ సంస్థానం రాజు అయిన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తాను స్వతంత్రుడిగా ప్రకటించుకుని భారతదేశంలో కలవకుండా పరిపాలన కొనసాగించాడు. సంస్థానం లోని ప్రజలు భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. దొరల పెట్టి చాకిరిలో గ్రామీణ ప్రాణజానిక మగ్గిపోతుంటే నిజాం అండతో రజాకర్లు చెలరేగిపోయారు. ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. ప్రజలను దోచుకుని హత్యాకాండలు కొనసాగించారు. రజాకర్ల నాయకుడు కాశీం రాజ్వి సంస్థానంలోని ప్రజలను దోచుకొని అడ్డు వచ్చిన వారిని అంతముందించాడు. హైదరాబాద్ సంస్థానంలో జరుగుతున్న అరాచకాలకు ముగింపు పలకాలని అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో పేరిట సెప్టెంబర్ 13 న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానాన్ని చుట్టుముట్టింది.సెప్టెంబర్ 17 నాడు నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన తర్వాత హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం




కాబడింది. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక్ కురుమ ,రాధాకృష్ణ యాదవ్, అరవింద్, ఆంజనేయులు సాగర్, మహేష్ యాదవ్,పద్మ, సరోజ రెడ్డి మేరీ, రవి నాయక్, సంజీవ్, సురేష్ యాదవ్, ఆత్మరావ్, పవన్, తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 19న పాడేరులో వైద్య కళాశాలపై ఆందోళన

వైసిపి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు మాజీ ఎంపీ జి మాధవి మాజీ ఎమ్మెల్యే కే భాగ్యలక్ష్మి



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రమైన పాడేరులో 19 వైద్య కళాశాల ప్రైవేటు కరణ కు వ్యతిరేకంగా చేపట్టే ఆందోళన కార్యక్రమంలో వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర అరకు మాజీ ఎంపీ జి మాధవి మాజీ ఎమ్మెల్యే కే భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక విలేకరులతో కొయ్యూరులో వారు మాట్లాడుతూ వైసిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదవాడికి సక్రమంగా వైద్యం అందాలని సంకల్పంతో వైద్య కళాశాల పాడేరు ఏర్పాటు చేస్తే దానిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు చూస్తుందన్నారు. ఇదే జరిగితే పేదవాడికి గిరిజనులకు వైద్యం అందని ద్రాక్షల తయారవుతుందని పేద వైద్య విద్యార్థులు లక్షల రూపాయలు కట్టి వైద్య విద్యను అభ్యసించలేరని అన్నారు ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని న్ని చేపడుతున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలో ఉన్న వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు

## మహిళల ఆరోగ్యం మెరుగుదల

# కోసం స్వస్థ నారీ - సశక్త్ పరివార్





**ఆలమూరు,సెప్టెంబర్ 17(అఖండ భూమి న్యూస్):**మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో 'స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం తీసుకొని రావడం జరిగిందని కొత్తపేట డిఎంహెచ్వో డాక్టర్ సుమలత తెలిపారు. బుధవారం పెదపళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్, ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మాస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఆరోగ్య- కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా సాగే ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ మందిరాలు, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తారన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ అంటే ఆరోగ్యవంతమైన కుటుంబం, అదే బలమైన సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందని డాక్టర్ సాయి కిషోర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో చింతలూరు సాగు నీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్,వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి ఆశ సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాతవరం ఎంపీడీవో గా ఎంఎస్ శ్రీనివాసులు నియామకం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎంఎస్ శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో ఈయన అనకాపల్లి జిల్లా డోమా కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్గా పనిచేస్తూ ఎంపీడీవో గా పదోన్నతి పొందారు విశాఖపట్నం జిల్లా పరిషత్ సీఈవో ఆదేశాల మేరకు నాతవరం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు నూతన ఎంపీడీవో కి డిప్యూటీ ఎంపీడీవో కే మూర్తి బాబు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పలువురు అధికారులు కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన : కురుపాటి రఘునమ్మ !!,




**సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా చండూర్ వెలుగు ఆఫీస్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చందూరు మండల అధ్యక్షురాలు, కురుపాటి రఘునమ్మ గారు జెండా ఎగరవేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎపిఎమ్ వి.యాదయ్య,సిబిఒ శ్రీనివాస్,సిసిఈలు ఎన్.సత్యం,పి.అంజయ్య, శ్రీశైలం, అకౌంట్ ట్ట్ అనురాధ, కంప్యూటర్ అపారేటర్ కవిత.. తదితరులు పాల్గొన్నారు...

## కలెక్టరేట్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం...







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. కామారెడ్డి పట్టణంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి అనంతరం కలెక్టరేట్ లో పోలీసు వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ గావించి ప్రజలను ఉద్దేశించి నిజాం నిరంకుశ రాజరిక పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలు అనుభవించిన బాధలనుండి విముక్తి పొందారు. తెలంగాణ సాయుధ పోరాటం , ఇతర ప్రజా ఉద్యమాల ద్వారా విముక్తి పొంది 17 సెప్టెంబర్ 1948లో పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమై తెలంగాణ ప్రజలు పొందినారు. స్వేచ్ఛ స్వాతంత్రం తీరు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ద్వారా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లాలో అమలు గురించి జిల్లా ప్రజలనుద్దేశించి తెలంగాణ వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి. ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులచే హాస్పిటల్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం లో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి...







**హైదరాబాద్ సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్ వద్ద ఏర్పాటుచేసిన జండా వందన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మియాపూర్ లో గోశాలను కూల్చిన హైడ్రా... మండిపడుతున్న హిందూధర్మిక సంస్థలు...




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మియాపూర్ డైనమిక్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గోశాలను బుధవారం హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాలనీలోని ఎమినిటీస్ స్థలంలో ఏర్పాటు చేసిన ఓ గోశాలను నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని హైడ్రా అధికారులు కూల్చివేసినట్లు కాలనీవాసులు తెలిపారు. హైడ్రా వ్యవహారాన్ని పలు హిందూ ధార్మిక సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఓవైసీ సోదరులు చెరువు నడిబొడ్డున కళాశాల నిర్మించుకొని దందా చేస్తుంటే బీరాలు పలికిన హైడ్రా కమిషనర్ గోమాతలు ఆశ్రయం పొందుతున్న కేంద్రాలను కూల్చివేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా నిర్మాణాలు కూల్చివేయడం అమానుషమన్నారు. దేవాలయాన్ని ఆనుకొని ఏర్పాటైన గోశాలను ఎలా కూలుస్తారని, రోడ్డున పడ్డ గోమాతల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మరో వర్గం వారి వ్యాపార కేంద్రాలను వదిలేసిన హైడ్రా హిందువుల ఆధ్యాత్మిక కేంద్రాలను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. గోశాలల విషయంలో హైడ్రా పునరాలోచించుకోవాలని హితవు పలికారు.

# గొర్రెల కాపర్ల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన కురుమ సంఘం నాయకులు



**కొడంగల్ సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** వికారాబాద్ జిల్లా, బొమ్మ రాస్పేట్ మండలంలోని నందార్ పూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపర్లు మల్లప్ప, ఎల్లప్ప లు తమ గొర్రెలను మేతకు తీసుకు వెళుతున్న క్రమంలో, రోడ్డు దాటే సమయంలో ప్రమాదవశాత్తు గొర్రెలు మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, కురుమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు క్యామ మల్లేశం, కురుమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు తూముకుంట అరుణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు....

# కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన చామల



**ఆలేరు సెప్టెంబర్ 17. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతలపనీ సునీత అర్ధాంగి శ్రీనివాసరెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయాలు తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి, నాయకులు దోనకొండ కృష్ణ, బాల్దే రాములు, శికిలం శ్రీను, కాసుల భాస్కర్, జెట్ట సిద్దులు, సాయి, యాదగిరి, మొరిగాడి సాయిరాం, శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# శంఖవరంలో దసరా మహోత్సవాలకు రాట ముహూర్తం




**శంఖవరం, సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరంలోని శివాలయం ఆవరణలో ఆటో యూనియన్, మధ్య వీధి రామాలయం ఆవరణలో ఆ వీధి ప్రజలు దసరా మహోత్సవాలకు చేసే ఏర్పాట్లలో భాగంగా రాట ముహూర్తం చేసి, దసరా ఉత్సవాలకు అంకురార్పణ చేసారు. స్థానిక శివాలయం ఆవరణలో శ్రీ శివ సత్య ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు రాంపల్లి కుమార్ శర్మ వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు చేయగా ముత్తైదువులు, ఆటో యూనియన్ సభ్యుల చేతుల మీదుగా రాట ముహూర్తం గావించారు. దసరా ఉత్సవాలకు నెలకొల్పే అమ్మవారి విగ్రహాన్ని వంకాయల సుబ్బలక్ష్మి, కుమారులు సురేంద్ర, వెంకటరమణ సమకూర్చేందుకు ముందుకు వచ్చారు. మధ్యవీధి రామాలయం ఆవరణలో ప్రతీ ఏడాది భవానీ మాలాధారులు విడిది చేస్తుండగా, ఈ ఏడాది రామాలయం ఆవరణలో దసరా మహోత్సవాలకు శ్రీకారం చుట్టారు. మధ్యవీధి ప్రజలు, భవానీ మాలాధారులు, గ్రామస్తుల సహకారంతో దసరా మహోత్సవాలను అట్టహాసంగా చేయాలని నిర్ణయించి, బుధవారం ఉదయం రాట ముహూర్తం చేసి, ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు బొమ్మిడి సత్తిబాబు, భాష మాణిక్యాలు, బాబ్జి , కోట్ని బుజ్జి, మైనం సూరిబాబు, బొమ్మిడి వెంకటరమణ, బొర్రా రాజు, దేవరపు సుబ్రహ్మణ్యం, నడిశెట్టి పండు, గాది రమణ, మద్దూరి మణి, గంద్రేటి రాజ్ కుమార్, బొమ్మిడి శ్రీను, దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబానికి బలం

డాక్టర్ మంజు భార్గవి...




**అనంతగిరి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** స్త్రీ బలంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం బలంగా ఉంటుందని లంగుపర్తి ప్రాథమిక వైద్యాధికారి మంజు భార్గవి అన్నారు. బుధవారం లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి శాస్త్రక్ పరివార్ అభయాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యం మరియు శ్రేయస్సు ఒక బలమైన శక్తివంతమైన కుటుంబానికి పునాది అన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలోని స్త్రీలు పిల్లలు యువతులు క్రమం తప్పక ఆరోగ్య పరీక్షలు మరియు స్కానింగ్ లు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా సమతుల్య ఆహారం టీకాలు మానసిక పరిశుభ్రత శారీరక దారుణ్యం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు చేసుకోవాలన్నారు. ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ధైర్యంగా శక్తివంతంగా ఉండే సమాజాన్ని నిర్మించడానికి అందరూ కట్టుబడి ఉండాలన్నారు .దీని ద్వారా మా దేశ భవిష్యత్తు ప్రకాశవంతంగా ఆరోగ్యంగా ఉంటుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్ ,పీహెచ్ఎన్ వెంకటలక్ష్మి, ఎం పి హెచ్ ఓ రాజారావు ఎం ఎల్ హెచ్ పి, ఏ ఎన్ ఎం లు హెల్త్ అసిస్టెంట్ దేముడు, ఆశ కార్యకర్తలు గ్రామస్థులు సోవేరి సుబ్బారావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# జమాయితే- ఉలుమా-ఏ హింద్ నూతన కమిటీ ఏర్పాటు



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం లో జమాయితే ఉలుమా ఎ హింద్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ జామియా మసీదు లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మౌలానా సయ్యద్ రఫీ సాహెబ్ మౌలానా ఆసిఫ్ సాహెబ్ ఆధ్వర్యంలో మౌలానా హిదాయతుల్లా ని అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు ముస్లిం మత పెద్దలు నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో విద్యాశాఖ మంత్రి హామీ నెరవేరేనా...?

చదువుకు దూరం కానున్న పిల్లలు.

రోడ్డు కు ఫారెస్ట్ శాఖ మోకాలడ్డు!!

అనుమతులు ఇవ్వక నిలిచిపోయిన రూ.3కోట్ల పనులు.

జల దీక్షతో నిరసన తెలిపిన గిరిజనులు.





**అనంతగిరి, సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఆఅల్లూరి జిల్లా,అనంతగిరి మండలం పినకోట పంచాయతీ సోలుబోగు గ్రామంలో 13మంది పిల్లలు బోటుపై ప్రమాదకర ప్రయాణంతో అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి మండలం తామరబ గ్రామంలో గల ఎంపీపీ స్కూల్లో చదువు కోసం వెళుతున్నారు. ఈ వార్త జాతీయ మీడియా,స్థానిక మీడియాలో ప్రచురించడంతో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్,ఎస్టీ కమిషన్ చైర్మన్ అల్లూరి జిల్లా కలెక్టర్ స్కూలు,రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. కలెక్టర్ స్పందిస్తూ ట్రైనింగ్ కలెక్టర్, ఇంజనీరింగ్ జిల్లా విద్యాశాఖ అధికారులు స్వయాన సో లుబొగు గ్రామాన్ని సందర్శించి అనకాపల్లి జిల్లా, దేవరాపల్లి మండలం సమీపంలో గల వీరభద్ర పేట నుండి సోలుబొంగు నుండి కొత్త బురగ గ్రామం వరకు ఆరు కిలోమీటర్లు రూ.3 కోట్ల 60 లక్షలతో ఉపాధి హామీ పథకం ద్వారా మెటల్ రోడ్డు నిధులు మంజూరు చేశారు. దాంతో వెంటనే రోడ్డు పనులు మొదలుపెట్టారు. జూలై నెలలో ఫారెస్ట్ అధికారులు పరిమిషన్ లేదని రోడ్డు పనులు నిలుపుదల చేశారు. సొల్లు బొంగు,కొత్త బురగ గ్రామాల్లో 50 కుటుంబాలకు చెందిన 180 మంది జనాభా జీవనం సాగిస్తున్నారు. అనంతగిరి మండల కేంద్రానికి వెళ్ళాలి అంటే అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలానికి వెళ్లాలలంటే మా గ్రామం నుండి పడవ ప్రయాణం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వెళ్ళాసిందే,అక్కడి నుండి ఎస్.కోట మీదుగా 120కిలోమీటర్లు ప్రయాణం చేయవలసిందేనని వాపోయారు,ప్రభుత్వం వారు రెండు వారాల్లో స్కూలు, రోడ్డు పనులు మొదలుపెట్టారు.దింతో ఫారెస్ట్ శాఖ అనుమతులు లేకపోవడంతో రోడ్డు పనులు మద్యాంతరంగా నిలిచిపోయాయి. నేటికీ నాలుగు నెలలు గడుస్తున్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు, తక్షణమే ఫారెస్ట్ శాఖ అనుమతుల కోసం ప్రత్యేక డిఎల్సి ఏర్పాటు చేసి ఫారెస్ట్ నిమతులు మంజూరు చేయాలని రెండు గ్రామాల గిరిజనులు డిమాండ్ చేసారు, తక్షణమే ఫారెస్ట్ అనుమతులు మంజూరు చేయాలని,జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు అధికారి స్వయాన పరిశీలన చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.గోవిందరావు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిధులు మంజూరు చేసిన వెంటనే సంబరాలు చేసుకున్న ఆదివాసి గిరిజనులకి ఫారెస్ట్ అధికారులు అనుమతులు పోవడం చాలా అన్యాయమన్నారు,తక్షణమే ఫారెస్ట్ అనుమతులు ఇవ్వకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద డోలి యాత్ర చేపట్టి నిరసన చెపడతామని అన్నారు, ఈ కార్యక్రమంలో గెమ్మెల దేముడు,సుకురు రామస్వామి,కాకర గంగరాజు,చింత భీమరాజు, తామర్ల కన్నయ్య,గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ దేశవ్యాప్త కుట్ర!

వందలో నలుగురికె ,బెనిఫిట్

చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు

రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప

జాతి పట్ల విశ్వాసంగా లేరు

చైతన్యంతో శాంతియుతంగా పోరాటం...

రాక్స్, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు

డాక్టర్ ఆర్. ఎస్. రత్నాకర్




**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై మోదీ, బీజేపీ దేశవ్యాప్తంగా చేస్తున్న ఎస్సీ వర్గీకరణ, చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర అని జాతీయ అధ్యక్షులు మాలమహానాడు, రాక్స్ డాక్టర్ అర్ఎస్ రత్నాకర్ తీవ్రంగా విమర్శించారు. స్థానిక ప్రెస్ క్లబ్లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రత్నాకర్ మాట్లాడుతూఅసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అన్నారు. బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే మన మోడీ సాబ్ దేశవ్యాప్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందని, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ గారు? అని ప్రశ్నించారు. అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు మాల సామాజిక వర్గంపై పగ తీర్చుకుంటే, మాలలు: హోల్ సేల్ మేనమామ మాలలకు అన్యాయం జరుగుతున్న ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోవద్దని, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం, అన్యాయం అన్నారు. చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి అన్నారు. రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులారా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు.. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి.. మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి అంటూ పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో ఏనాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈ రోజు ఎదుర్కొంటూ ఉందన్నారు. పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయామయని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోడపాటి వెంకటేశ్వరరావు, కీర్తి నాయుడు, చిత్తూరు సుమన్, కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, నూకతాటి గౌతం, మర్రి పుష్పరాజు, వీడూరి గంగరాజు, కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో

మెగా ఉచిత వైద్య శిబిరం

ప్రారంభించిన ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకుని భారతీయ జనతాపార్టీ నాయకుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ సారధ్యంలో సహృదయ ఫౌండేషన్, మదర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం 50 వ వార్డు దుర్గా నగర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజున పార్టీ నాయకులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన యువ నాయకుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ ను ఎంపీ పురందేశ్వరి ఎమ్మెల్సీ సోము వీర్రాజు అభినందించారు. నిర్వాహకుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రపంచంలో బలీయశక్తిగా తీర్చిదిద్దుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజున పేదలకు వైద్య సేవలు అందించాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన ప్రజలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి,బీపీ షుగర్ పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందచేశారని ఆయన చెప్పారు.వైద్య శిబిరాన్ని సందర్శించిన వారిలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ,టీడీపీ నాయకులు యర్రా వేణుగోపాలరాయుడు,హరి బెనర్జీ,అజ్జరపు రమేష్,మరుకుర్తి రవి యాదవ్,బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర,నాయకులు రేలంగి శ్రీదేవి,బొమ్ముల దత్తు,అడబాల రామకృష్ణారావు,యెనుముల రంగబాబు,నీరుకొండ వీరన్న చౌదరి,ఆదిత్య తదితరులు ఉన్నారు.

# కాట్రేనికోన పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల



**కాట్రేనికోన సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో ఉండే ప్రజలకు పంచాయతీలే పట్టుకొమ్మ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల ప్రభుత్వవిప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) కాట్రేనికోన పంచాయితీ భవనాన్ని బుధవారం ప్రారంభించారు.యమ్ జి యన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు 35 లక్షలతో (జీ1)నూతనంగా నిర్మించిన కాట్రేనికోన సచివాలయం(1)భవనాన్ని ప్రారంభించి ప్రారంభించి, అనంతరం మాట్లాడారు.గ్రామాల్లో నివసించే ప్రజలకు పంచాయతీలే అభివృద్ధిపథంలో నడిపిస్తాయని అన్నారు.పంచాయతీల అభివృద్ధి, పాలకుల పాలన మెరుగ్గా ఉంటే గ్రామాలు అందంగా వుంటాయని ఎమ్మెల్యే అన్నారు.పంచాయతీ భవనాన్ని ఇంత అందంగా తీర్చిదిద్ది గ్రామప్రజలకు అందుబాటులోకి తెచ్చిన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ను ఎమ్మెల్యే అభినందనలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ అధికారి మన్నే నరహరి,ఎంపిడిఓ ఎస్ వెంకటాచలం,పంచాయతీ కార్యదర్శి జగడం సత్యనారాయణ,టీడీపీ మండలపార్టీ అధ్యక్షులు మరియు చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్,దాట్ల పవన్,మండల కాట్రేనికోన సర్పంచ్ మరియు సర్పంచుల సమైఖ్యఅధ్యక్షులు గంటి వెంకటసుధాకర్,టీడీపీ సీనియర్ నాయకులు నాగిడి నాగేశ్వరరావు,రాష్ట్ర అక్వా బోర్డు మెంబర్ విత్తనాల నాగశ్రీనివాసరావు,కాట్రేనికోన గ్రామకమిటీ అధ్యక్షులు వాసంశెట్టి రాజేశ్వరరావు,వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు,మండల నీటిసంఘం అధ్యక్షులు ఆకాశం శ్రీనివాస్,ఎంపిటిసి మోకా చంద్రనాగరత్నం,మాజీ సర్పంచ్ ఎస్ ఆర్ కే తాతాజీ బాబు,ఇసుకపట్ల వేంకటేశ్వరరావు,సంసాని నాగేశ్వరరావు, ఎంపిటిసి సంఘాని మునింద్ర,పంచాయతీ మెంబెర్స్ వాసంశెట్టి శ్రీనివాస్,నల్లా హరికిషోర్,పి ఎస్ యన్ రాజు,మాజీ సోసైటీ అధ్యక్షులు జగడం బాలయోగి,వైసీపీ మండల అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి,చల్లగల అప్పారావు,గుత్తుల సత్యనారాయణ, వడ్డి శ్యామ్ ప్రసాద్,నల్లా రాంబాబు, అయితాబత్తుల శ్రీనుబాబు,గిడ్ల శ్రీనివాసరావు,సుంకర పవిత్ర,నందిక శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# పసుమర్రు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ముఖ్య అతిథులుగా పాల్గొన్న తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ , మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్



**చిలకలూరిపేట సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** రూరల్ మండలంలోని పసుమర్రు గ్రామం నందు ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని కార్డులు పంపిణి చేసిన తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్.రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ అనంతరం మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు క్యూఆర్ కోడ్తో అధునాతన సాంకేతికతను కలిగి ఉన్నాయని, ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులకు సులభంగా రేషన్ సరుకులు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గ్రామ పెద్దలు జాలాది సుబ్బారావు,గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలి

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు




**రౌతులపూడి సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని నూతనంగా నియమితులైన గ్రామ కమిటీ అనుబంధం విభాగాల పార్టీ నాయకులకు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా రౌతులపూడి మండలం దిగువశివాడ గ్రామం, గంగవరం గ్రామాల్లో గిరి బాబు పర్యటించారు. నూతన అనుబంధ విభాగాల అధ్యక్షులతో ముద్రగడ గిరిబాబు సమావేశం నిర్వహించారు. గిరిబాబు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి అవసరమైన ప్రణాళికల గురించి చర్చించారు. రానున్న రోజుల్లో వైసీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. వైసిపి పాలనలో అందించిన సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంలో రద్దు చేయడం దారుణం అన్నారు. గ్రామాల్లో రహదారులు చాలా దారుణంగా ఉన్నాయని, రహదారులు ను తక్షణమే నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని గిరిబాబు ను ప్రజలు కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివ కుమారి, జడ్పీటీసి గొల్లు దివాణం, వాసిరెడ్డి భాస్కరబాబు, సర్పంచ్ లు కొరుప్రోలు దేవుడు,సైపురెడ్డి వెంకట రమణ, గొల్లు వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు వరసల రహదారి భారత నిర్మాణం పై జాతీయ ప్రాధికార సంస్థ సహకారంతో, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సు కు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ




**ప్రత్తిపాడు సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన కీలక అంశాలను ఈ సదస్సులో చర్చించారు. జాతీయ రహదారి నిర్మాణ సమయంలో ఎదురయ్యే సమస్యలు, అడ్డంకులు, భూమి స్వాధీనం, స్థానిక ప్రజలకు కలిగే అసౌకర్యాలు, పర్యావరణ సంబంధిత అంశాలు మొదలైన వాటిపై సవివరంగా చర్చించారు. రహదారి నిర్మాణం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం, స్థానికంగా అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చడం, ప్రజలతో సానుకూలంగా సంభాషించడం, నిర్మాణ సమయంలో తాత్కాలికంగా కలిగే రవాణా సమస్యలను పరిష్కరించడం వంటి వంటి అంశాలపై అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సమాలోచనలు జరిపారు. ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ ఈ సందర్భంగా మాట్లాడుతూ, “ దీర్ఘకాలిక అభివృద్ధిని అందించగలిగే కీలకమైన మౌలిక వసతుల్లో జాతీయ రహదారి నిర్మాణం ఒకటి అన్నారు ..అయితే నిర్మాణ సమయంలో ప్రజల హక్కులు, భద్రత, జీవనోపాధి అంశాలను కాపాడుతూ పనులు సాగేలా చూడటం మన అందరి బాధ్యత” అని పేర్కొన్నారు

# సమగ్ర మహిళా అవగాహన సంఘం (విమ్స్) ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ..



**సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం మన్యపురట్లలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సమగ్ర మహిళ అవగాహన సంఘం(విమ్స్) . ఆధ్వర్యంలో నాణ్యమైనవి వాయిదా పద్ధతిలో నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ చర్య స్థానిక కమ్యూనిటీకి తక్షణ సహాయం మాత్రమే కాకుండా మహిళల సామాజికుఆర్థిక స్థితిని మెరుగుపరచేందుకు సంఘం పెట్టిన సంకల్పానికి ప్రతీక కూడా కావడమే ముఖ్యం. ఈ కార్యక్రమంలో పప్పు, బియ్యం, నూనె, వస్తువులు, సబ్బు వంటి నిత్యవసర సరుకులను ఎంపిక చేసి అవసరమున్న కుటుంబాలకు వివిధ ప్రమాణాల్లో పంపిణీ చేయగా, మహిళల ప్రత్యేక అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని హైజీన్ కిట్స్ మరియు చిన్న ఆర్థిక సేవల గురించిన సమాచారం కూడా అందించారు. సంఘం నివేదిక ప్రకారం పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా, స్థానిక నాయకులు మరియు స్వచ్ఛందుల సహకారంతో సక్రమంగా జరిగింది. సమగ్ర మహిళ అవగాహన సంఘం ప్రధాన లక్ష్యం మహిళల విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన పెంచడం. అందుకు సంబంధించి శిక్షణ శిబిరాలు, స్వచ్ఛంద కార్యక్రమాలు, నిరుద్యోగ మహిళలకు స్మాల్ స్కిల్స్ ట్రైనింగ్ మొదలైన పనులను సంఘం నిరంతరం చేపడుతోంది. సంఘ ప్రతిపాదకుల సంఖ్య తగ్గుండకుండా, వీటిని స్థిరత్వంతో అమలు చేయడం ద్వారా స్థానిక మహిళలు స్వయం హిత సహకార సమూహాలు, చిన్న వ్యాపారాలు ప్రారంభించే దిశగా అడుగులు చేస్తాము అన్నారు. సంఘ అధ్యక్షుడు ఎల్ వి రమణ మాట్లాడుతూ, “మహిళల అభ్యున్నతే మా ప్రధాన లక్ష్యం. ఈ సరుకుల పంపిణీ తాత్కాలిక సహాయం మాత్రమేబీ దీని ద్వారా మహిళల విజ్ఞానాన్ని పెంచి, స్వావలంబనకు మార్గం చూపడమే ఇటు మా దీర్ఘకాల లక్ష్యం” అని చెప్పారు.

అఖండ భూమి

గురువారం 18-09-2025

# సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

తెదేపా మండల సమావేశంలో పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి.



**జి.మాడుగుల సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని, పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పాడేరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తెలిపారు. మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ విశ్రాంతి మందిరంలో బుధవారం తెదేపా మండల అధ్యక్షులు వంతాల కొండలరావు అధ్యక్షతన నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ పార్టీ పదవులు రాలేదని అధైర్య పడవద్దని, అందరిని పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. ప్రజలతో మమేకమై పథకాలు ప్రజలందరికీ చేరే విధంగా చూడాలన్నారు. అనంతరం మండలంలో నెలకొన్న సమస్యలపై నాయకులు చర్చించారు.కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తున్న సమయంలో స్థానిక నేతలకు, కార్యకర్తలకు కనీస సమాచారం ఇవ్వకపోవడం చోచనీయమన్నారు. ఇప్పటికే తెదేపా ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నార కాలం గడుస్తున్నప్పటికి తెదేపా నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదని పలు పంచాయతీల నాయకులు, కార్యకర్తలు ఆవేదన వెళ్ళబుచ్చారు. మండల నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇచ్చేలా తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ లొంబోరి అప్పలరాజు, మండల అధ్యక్షులు వంతల కొండలరావు,ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టీబాబు, రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్ర విజయరాణి, పాడేరు పి ఏ సీ ఎస్ అధ్యక్షులు బుజ్జి, డైరెక్టర్ కిముడు కళ్యాణం, డైరెక్టర్ కిముడు వెంకటరమణ , సీనియర్ నాయకులు కొండపల్లి పిన్నయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమిరెడ్డి నాగబ్బాయి, లగిసిపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, సీనియర్ నాయకులు కిడారి బింబాబు, పాటి బింబాబు, క్లస్టర్ ఇంచార్జిలు వంజరి చిరంజీవి నాయుడు, కోరాబు శ్రీనువాస నాయుడు,యూనిట్ ఇంచార్జీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు, ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



లంగుపర్తి,పినకోట,భీమవరం పిహెచ్సి పరిధిలో శిబిరాలు.





**అనంతగిరి, సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలంలో కేంద్ర ప్రభుత్వం ఎంతో పటిష్టత్మకంగా చేపట్టిన స్వస్థ్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం ఈ కార్యక్రమం మూడు పి హెచ్ సి పరిధిలో డా,రూప్ చంద్ ఆధ్వర్యంలో జినబాడులో అలాగే లంగుపర్తి పిహెచ్సి పరిధిలో మేడపర్తి గ్రామం లో, భీమవరం పిహెచ్సి పరిధిలో వారి వారి పి హెచ్ సి పరిధిలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానిద్దేశించి అవగాహనలో భాగంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ..ఈ కార్యక్రమం గిరిజన మహిళలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పత్యేక ఆరోగ్య అవగాహనా కార్యక్ర్యమం నిర్వహిస్తుందని వివరించారు,అలాగే రక్తహీనత, రక్తపోటు మరియు క్యాన్సర్ వంటి మహిళ ఆరోగ్య సమస్యలకు సమగ్ర స్క్రీనింగ్ లను నిర్ధారించడం అభియాన్ లక్ష్యమని ప్రసుతి శిశువు మరణాల రేటును తగ్గించడానికి రోగానిరోధక ప్రయాత్నాలు పోషక ప్రయోజనాలు మద్దత్తు ఇవ్వడం అభియాన్ యొక్క ముఖ్య లక్ష్యం అని అవగాహన చేశారు, అలాగే సమతుల్యమైన ఆహారం, మానసిక,శరీర శుభ్రత వల్ల శారీర దృఢత్వానికి కొలమానం అని అన్నారు, అందుకు మంచి ఆరోగ్య కరమైన అలవాటులను అలవార్చుకోవాలన్నారు, ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వరకు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలనుండి వచ్చిన మహిళలు, వృద్ధులు,యువత, విద్యార్థులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచులు గుమ్మకోట సర్పంచ్ పాగి అప్పారావు,జీనాబాడు ఎంపీటీసీ, ఆర్. వెంకటలక్ష్మి, టీడీపీ అధ్యక్షులు గండి సురేష్, సెక్రటరీ,రమ్య,లంగు పర్తి సర్పంచ్ ముత్యాలమ్మ, పెంటమ్మ,ఎంపీటీసీ జవర్ధన్ అలాగే పినకోట వైద్య సిబ్బంది,ఎంపీహెచ్ఓ, బి.గంగరాజు, హెచ్.పీ సావిత్రి హెచ్ ఎస్,రామకృష్ణ, ఎంఎల్ పిహెచ్,పి. తులసి పుష్పలత, ఏఎన్ఎం వి.సత్యవతి,రజిని, హెల్త్ అసిస్టెంట్,రామరాజు గోవింద్ దున్నదొర,ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ వి లక్ష్మి, హెచ్ఎస్ జలంధర్, ఎల్టి నాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు, పీహెచ్ఎన్ వెంకటలక్ష్మి, రాజారావు ఎంపిహెచ్ఈ ఓ,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కందుల దుర్గేష్ జన్మదిన వేడుకలు

వేలాదిగా తరలివచ్చి, శుభాకాంక్షలు తెలిపిన కూటమి శ్రేణులు జనసైనికులు, అభిమానులు

కార్యక్రమానికి హాజరైన తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్





**తూర్పుగోదావరి జిల్లా: సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని లయన్స్ క్లబ్ లో మంత్రి కందుల దుర్గేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వేలాదిగా తరలివచ్చిన కూటమి శ్రేణులు, జనసైనికులు, అభిమానులు మంత్రి దుర్గేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమానికి తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు లు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు విజ్జేశ్వరం నుండి నిడదవోలు వరకు ర్యాలీగా వచ్చిన మంత్రి కందుల దుర్గేష్ లయన్స్ క్లబ్ కు చేరుకోగానే సర్వమత ప్రార్ధనలతో జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఆ తర్వాత వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అభిమానులు జనసేన పార్టీ గుర్తుతో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసిన మంత్రి దుర్గేష్ వేడుకలపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలకు వచ్చిన వారికి అన్నదానం ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వంలో పర్యాటక మంత్రి అంటే ఎప్పుడూ బూతులే మాట్లాడేవారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పర్యాటక శాఖను ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి కందుల దుర్గేష్ కృషిని పలువురు కొనియాడారు. వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ ఆప్యాయంగా పలకరించడం ఆకట్టుకొన్నది. కూటమి ప్రభుత్వ పాలన,15 నెలల కాలంలో మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలులో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, జై కందుల పేరుతో మార్మోగిన పాటలు ప్రతి ఒక్కరినీ ఆకర్షించాయి.ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మంత్రి దుర్గేష్ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## జేగురుపాడులో ఇంటింటికి చెత్తసేకరణను పరిశీలించిన డిప్యూటీ సీఈవో





**కడియం మండలం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** జేగురుపాడు గ్రామంలో జరుగుచున్న ఇంటింటికి చెత్త సేకరణ, చెత్త నుండి సంపద తయారీ వంటి పనులను బుధవారం డిప్యూటీ సీఈవో రామ్ గోపాల్ పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ చెత్త సేకరణ కార్యక్రమం అమలుపై ఆ గ్రామస్తులను, పరిశుద్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరును కూడా ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్, ఇంచార్జ్ ఎంపీడీవో సుబ్బారావు, డిప్యూటీ ఎంపీడీవో ఎన్.శ్రీనివాసరావు, కార్యదర్శి అయినవిల్లి శ్రీనివాసరావు, మండలపరిషత్ సీనియర్ అసిస్టెంట్ దాస్,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానం శ్రీశైలంలోశ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలోక కళ్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాధికాలు దేవస్థానంసేవగా సర్కారీసేవగా నిర్వహించబడుతున్నాయి. సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుపలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలని అనుకున్న పములలో ఆటంకాలు తొలిగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కొరిని కోరికలు నెరవేరుతాయని ఆయుదారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## శ్రీశైలం దేవస్థానం శ్రీశైలంలోసాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలదేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి భజన మండలి, రేగడగూడురు, నంద్యాల జిల్లా వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, లింగాష్టకం, శ్రీశైల శివమయం. శివశివ శంకరా. అమ్మా భ్రమరాంబాదేవి, కనరండి కనరండి శ్రీశైలం పాతాళగంగమ్మ పాదాలు కడుగగా మొదలైన పలు భక్తిగీతాలను, భజనకీర్తనలను నారాయణ, వెంకటమున్నయ్య, బాలరాజు, ఆంజనేయులు, సుబ్బమ్మ, రాములమ్మ, లక్ష్మీదేవి, వెంకటసుబ్బమ్మ తదితరులు అలాపించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ నిర్వహించబడుతున్నాయి. పరిరక్షణలో భాగంగా నిత్యరళారాధన కార్యక్రమాలు నిర్వహించారు

## ఈ కార్యక్రమంలో గెమ్మెల దేముడు,సుకురు రామస్వామి,కాకర గంగరాజు,చింత భీమరాజు, తామర్ల కన్నయ్య,గ్రామస్తులు, పాల్గొన్నారు

శ్రీశైల దేవస్థానం శ్రీశైలంలోవీరభద్రస్వామికి విశేష పూజలు



**శ్రీశైలం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానంలోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి జ్వాలా వీరభద్ర స్వామి వారికి విశేష పూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో శ్రీమల్లికార్జునస్వామివారి ,ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో వికిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం బాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలని లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా అరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లిజు గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను బరిపించబడుతుంది.

## పేట అర్బన్ సీఐ రమేష్ దంపతుల చేతుల మీదుగా గణపవరంలో అన్నదానం





**చిలకలూరిపేట సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండలం, గణపవరం గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ తమ సతీమణితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన వారికి, మాల వేసుకున్న స్వాములకు రమేష్ దంపతులు అన్నదానం చేశారు. అనంతరం, ఆలయ కమిటీ వారు అర్బన్ సీఐ రమేష్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు సీఐ దంపతులకు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట జనసేన పార్టీ యువ నాయకులు మండలం నేని చరణ్ తేజతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామస్థులు, అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పవర్ ఫిట్నెస్ జిమ్ తరపున మెడల్ సాధించిన రవి కుమార్ ని అభినందించిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



**సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** నేషనల్ ఒలింపిక్స్ డే సందర్భంగా కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమలాపురంలో పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహనలో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి సుమారు 300 మంది పోటీదారులు కాంపిటేషన్ లో పాల్గొనగా ఐ. పోలవరం మండలం మురమళ్ళ పవర్ ఫిట్నెస్ జిమ్ నుంచి పోటీ చేసిన వీధి రవికుమార్ 66 కేజీల విభాగంలో మూడవ స్థానంలోగెలుపొంది బ్రౌన్జ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు రవికుమార్ ని అభినందించి కేక్ కట్ చేసి దుస్సాలతో సత్కరించారు. మెడల్ సాధించడానికి ట్రైనింగ్ ఇచ్చి ప్రోత్సహించిన జిమ్ కోచ్ షేక్ వల్లి ని కూడా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పవర్ ఫిట్నెస్ జిమ్ కోచ్ ఎస్.కె వల్లి మాట్లాడుతూ మా జిమ్ తరపున పోటీల్లో పాల్గొన్న రవి కుమార్ మూడవ స్థానంలో నిలబడటం హర్షించదగ్గ విషయం అని.. భవిష్యత్తులో మరి కొంతమంది యువకులకు ట్రైనింగ్ ఇచ్చి మరిన్ని మెడల్స్ సాధించే విధంగా కృషి చేస్తానని.. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే ఒక మోడల్ జిమ్ గా పవర్ ఫిట్నెస్ జిమ్ ఉంటుందని పేర్కొన్నారు. అలాగే మరి కొంతమంది పోటీలలో పాల్గొన్న యువకులను ప్రోత్సహించి, వారిలో క్రీడా స్ఫూర్తిని రగిలించి భవిష్యత్తులో జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి కాంపిటేషన్ లో పాల్గొనే క్రీడాకారులుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎక్స్ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, జంపన బాబు, కాకర్లపూడి రాజేష్, కాకర్లపూడి బుజ్జి, మరి కొంత మంది నాయకులు, జిమ్ లో తర్ఫీదు పొందుతున్న యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ద్రవిడ ఉద్యమ పితామహుడు పెరియర్ రామస్వామి146వ జయంతి.



**యానం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** పెరియర్ రామస్వామి 146 వ జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన యానం ప్రాంతీయ పరిపాలనాధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ. ఎస్,సి.ఐ అడలర్సన్,ఉపాధ్యాయులు హంసాని రామలక్ష్మణుడు,కొల్లు ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ లక్ష్మణుడు మాట్లాడుతూ పెరియర్ రామస్వామి 17 సెప్టెంబర్ 1879 న ఈరోడ్-కోయంబత్తూర్ లో వెంకటప్ప నాయకర్-చిన్నత్యీ ముత్తమ్మల్ తల్లిదండ్రులకుజన్మించారని, ఈయనను ఈరోడ్ వెంకట రామసామి పెరియార్,తంథై పెరియార్,ద్రవిడ ఉద్యమపితామహుడని కూడా పిలుస్తారని, ఈయన భారతీయ తత్వవేత్త,రాజకీయవేత్త,స్వాతంత్ర్య మరియు సామాజిక కార్యకర్త, ఈయన ద్రవిడ ఉద్యమాన్ని ప్రారంభించారని, రామస్వామి తమిళనాడులో బ్రాహ్మణ ఆధిపత్యం మరియు లింగ-కుల అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని మరియు దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలను కలుపుతూ ద్రవిడనాడు అనే స్వతంత్ర రాష్ట్ర ఏర్పాటును ప్రతిపాదించారని, ఈయన ద్రవిడర్ కజగం అనే సామాజిక- సాంస్కృతిక సంస్థ స్థాపకుడని,పెరియార్ కాంగ్రెస్ పార్టీకి మరియు మహాత్మాగాంధీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను తెలియజేయడానికి కుడిఅరసు అనే వారపత్రికను ప్రారంభించారని, భారతదేశంలోని తమిళనాడు రాష్ట్రం పెరియార్ రామసామి జన్మదినాన్ని సామాజిక న్యాయదినోత్సవంగా జరుపుకుంటారని ఈ సందర్భంగా రామలక్ష్మణుడు తెలిపారు.

## తెలుగు సంస్కృతి అకాడమీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆర్డీ విల్సన్ అభినందించిన : రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ



**చిలకలూరిపేట సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** ఏపీ:తెలుగు భాషాభివృద్ధికి, వ్యాప్తికి విశేష కృషి చేస్తున్న తెలుగు మరియు సంస్కృత అకాడమి ఆధ్వర్యంలో విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఒక ఆత్మీయ సమ్మేళనం జరిగింది. అకాడమి నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ రచయిత, సంపాదకుడు ఆర్.డి.విల్సన్ (శరత్ చంద్ర)ను సమ్మేళనంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మాధవ్ ,ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి , స్వచ్ఛభారత్ చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు,రాష్ట్ర ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ సత్కరించారు.ఈ సందర్భంగా మోహన్ మాదిగ మాట్లాడుతూ, తెలుగు భాషను, సాహిత్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో విస్తరించడానికి అకాడమీ చేస్తున్న కృషిని అభినందించారు. ఆర్.డి. విల్సన్ వంటి సమర్థవంతమైన నాయకత్వం అకాడమికి లభించడం తెలుగు భాషకు, సాహిత్యానికి శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ సమ్మేళనానికి పలువురుప్రముఖ రచయితలు, సంపాదకులు, భాషాభిమానులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శరత్ చంద్రకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అకాడమి ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ సమ్మేళనంలో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తి పెంపుపై దృష్టి అచ్యుతాపురంలో పశువైద్య శిబిరం నిర్వహణ





**గోకవరం సెప్టెంబర్ 17 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అచ్యుతాపురం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పశువైద్య శిబిరం జరిగింది. జాతీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చికిత్స, అలాగే ఉచిత మందుల పంపిణీ చేపట్టారు. శిబిరాన్ని జగ్గంపేట ఏఎంసీ చైర్మన్ అడపా భరత్‌కుమార్, గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, టిడిపి మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు ప్రారంభించారు. పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు శిబిరాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులకు సమయానుకూల చికిత్స అందించడం వల్ల వాటి పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని, దాంతో పాల ఉత్పత్తి కూడా గణనీయంగా వృద్ధి చెందుతుందని వివరించారు. ఈ శిబిరంలో 65 గేదెలు, 17 ఆవులకు పరీక్షలు నిర్వహించి, సుమారు 20 వేల రూపాయల విలువైన మందులను ఉచితంగా అందజేశామని తెలిపారు. అలాగే జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం కింద సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 14 వరకు ప్రతి గ్రామంలో ప్రతి రైతు ఇంటికి వెళ్లి పశువులకు టీకాలు వేస్తున్నామని చెప్పారు. అచ్యుతాపురంలోనే ఇప్పటివరకు 392 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, ఏడీ ప్రభావతి, గోకవరం, కోరుకొండ, సీతానగరం మండలాలకు చెందిన పశువైద్యులు డాక్టర్ జి. లోకేష్, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ అన్నపూర్ణ నాయుడు, డాక్టర్ వనిత, డాక్టర్ సుప్రియ, వీఏఎస్ బృంద సభ్యులు ఎస్. బాబు, పిట్ట అరుణ్, కోలా ఏసుబాబు, ఆకుల కాశి తదితరులు పాల్గొన్నారు. రైతులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

